ఆదివారం
4-2-2024
సంపుటి : 20 సంచిక : 145
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# నేడు కేబినేట్ భేటీ

### సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం

### అసెంబ్లీ సమావేశాలు, హామీలపై చర్చించే ఛాన్స్

తెలంగాణ కేబినేట్ భేటీ ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు పనులతో పాటు, వచ్చే అసెంబ్లీ సమావేశాలపై భేటీలో చర్చించనున్నారు. అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అలాగే వివిధ శాఖల్లో గత ప్రభుత్వంపు అవినీతిపైనా చర్చించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి పెట్టనున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి తొలి బడ్జెట్ సమావేశాలు నిర్వహణకు సిద్ధమవుతున్నారు.

- హైదరాబాద్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్)

ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్టు చెబుతున్నారు. అంతకుముందు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ మంత్రి వర్గ సమావేశంలో ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీలపై చర్చించడంతోపాటు అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశముంది. వీటిలో రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసే అంశాలపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. ఈ రెండు పథకాలతోపాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుక దోహదం చేసినవిగా భావిస్తున్న మరో రెండు, మూడు పథకాలపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. కేబినెట్ భేటీలో చర్చించాల్సిన అంశాలపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి ఈ సమావేశాలు ఉండనున్నాయి. తొలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తొమ్మిదో తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. పదో తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్

2 లో..

# బీఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు..

- ఇంద్రవెల్లి సభపై అందుకే విమర్శలు..
- ప్రియాంక రాకపైనా కవిత అక్కసు
- ప్రియాంక కాలిగోటికి కూడా కవిత సరిపోరు
- ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

ప్రియాంక గాంధీ చేతులమీదుగా మహిళలకు 500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తే అడ్డుకుంటామని, నల్లబెలూన్లు ఎగురేస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంతకన్నా దుర్మార్గం మరోటి ఉండదన్నారు. ప్రియాంక కాంగ్రెస్ అగ్రనేత అన్న విషయం కవిత తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రియాంక కాలి గోటికి కూడా కవిత సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నా రని విమర్శించారు. అందుకే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

- హైదరాబాద్, ఫిబ్రవరి3 (హైదరాబాద్)

2 లో..

## బీఆర్ఎస్‌కు షాక్

- పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ డిప్యూటి సిఎం రాజయ్య
- పార్టీలో అవమానాలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి
- త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం

జనగామ,ఫిబ్రవరి3 (నినాదం న్యూస్): బిఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య భారాసను వీడుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌కు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. కొంత కాలంగా పార్టీలో అవమానాలను భరిస్తు న్నానని, ఇక తట్టుకోలేక బటయకు రావాలని నిర్ణయించుకున్నట్లు ప్రక టించారు. కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ

2 లో..

## బతికే ఉన్నా..

- పూనమ్ వీడియో విడుదల
- సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కోసం అలా చేశా
- పూనమ్ తీరును ఎండగడుతున్న నెటిజన్లు

2 లో..

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పెదవి విప్పని సిఎం రేవంత్
- మేనిఫెస్టో హామీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి
- ఎంపి బండి సంజయ్ డిమాండ్

హైదరాబాద్,ఫిబ్రవరి3(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసమే మోసపూరిత హామీలు ఇచ్చిందని, మేనిఫెస్టోను పట్టించుకోవడం లేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపిం చారు.కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదని రేవంత్ రెడ్డి అన్నారని.. ప్రతి హామీని అమలు చేస్తామని వందల సార్లు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని చెప్పారు. కానీ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మాట తప్పుతున్నారని.. అందుకు సాక్ష్యం మీ మేనిఫెస్టోనే అన్నారు.

2 లో..

# డిసెంబర్ 9.. జనవరి 9 పోయింది..

### ఫిబ్రవరి 9 వచ్చింది.. మరి రుణమాఫీ ఏది?

హైదరాబాద్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం

కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం%) అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు.500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నాం ˇన్నారు. పదేళ్లు మోడీ తమకు

2 లో..

## మేడారం జాతర పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): తెలంగాణ కుంభమేళాగా పేరు గాంచిన మేడారం సమక్క – సారలమ్మ జాతర ఈనెల 21 నుంచి ప్రారంభంకానుంది. జాతర తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి సీతక్క మేడారం మహాజాతర ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ జరిగే పనులను మంత్రి పరిశీలించారు. ఆపై కొండాయి గ్రామంలోని గోవిందరాజులు, నాగులమ్మ , సారలమ్మలను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. దొడ్ల వద్ద జంపన్నవాగుపై కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గత సంవత్సరం వరదలకు గోవిందరాజులు, సారలమ్మ, నాగు లమ్మ ఆలయ ప్రాంతాలు కొట్టుకుపోయిన విషయం తెలి సిందే. సీతక్క మాట్లాడుతూ.. జాతర ప్రాంగణం, వివిధ

2 లో..

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### మంత్రి పొన్నం ఆదేశాలు

- ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు
- రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలి
- ఎటువంటి సమస్యలకు తావు లేకుండా చూడాలి
- 14 నుంచి 21 వరకు శ్రీలక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు
- సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణంలోని టీటీడీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా

2

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా..

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): రాష్ట్రంలోని గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజినీర్స్ అండ్ వర్క్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

2 లో..

## సీఎం రేవంత్ రెడ్డితో మేయర్ విజయలక్ష్మి భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సీఎంకు మేయర్ వినతి చేశారు. స్టాండింగ్ కమిటీ ఏర్పాటు, కౌన్సిల్ సమావేశం, బల్దియా ఆర్థిక పరిస్థితిపై రేవంత్‌తో చర్చించారు. కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో ఇప్పటికే పలువురు కార్పొరేటర్లు హైకోర్టుకు వెళ్ళినట్లు సీఎం దృష్టికి మేయర్ తీసుకెళ్లారు. కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించేలా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఆదేశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని మేయర్ విజయలక్ష్మి కోరారు.

## ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్ అలీ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కవితది అదే ప్లాన్..

### ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్): కేసీఆర్ కుటుంబం తెలంగాణను లూటీ చేసిందని.. ఆ విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తోందని మండిపడ్డారు. తాను నిజామాబాద్ కొడలునని కవిత మాట్లాడిన తీరుకి ఉసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని ఎద్దేవా చేశారు. కవిత మా జిల్లా కోడలు అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన అని

2

## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

- గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు
- ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే
- ఛార్టెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం
- పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

2

## ఖమ్మం ఎంపీ టికెట్ కోసం డిప్యూటీ సీఎం సతీమణి దరఖాస్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)::** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకు న్నారు. శనివారం ఖమ్మం జిల్లా నుంచి భారీ ర్యాలీగా నందిని హైదరాబాద్‌కు బయలు దేరారు. పెద్ద సంఖ్యలో కార్య కర్తలతో హైదరాబాద్‌కు వచ్చిన ఆమె గాంధీభవన్‌లో ఖమ్మం ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నందిని మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకు న్నట్లు తెలిపారు. సోనియా గాంధీ ప్రియాంక గాంధీ ఖమ్మం జిల్లా నుంచి పోటీ చేయాలని కోరామని.. వాళ్ళు పోటీ చేస్తే అందరం కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామ న్నారు. సోనియా, ప్రియాంక ఖమ్మం నుంచి పోటీ చేయకుంటే తనకు అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు. తనకు అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తా అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటామన్నారు. తెలంగాణలో అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని నందిని ధీమా వ్యక్తం చేశారు.

## బతికే ఉన్నా..
### పూనమ్ వీడియో విడుదల

**లక్నో,ఫిబ్రవరి3(నినాదం న్యూస్):** తాను బతికే ఉన్నానంటూ బాలీవుడ్ నటి పూనమ్ పాండే ఇన్‌స్టాలో వీడియో షేర్ చేశారు. సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదకరంగా మారుతుందని.. దానిపై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానని వెల్లడించారు. 'మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలనుకుంటున్నా. నేను ఎక్కడికి వెళ్లలేదు. బతికే ఉన్నా. గర్భాశయ క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోలేదు. కానీ, అది వేలాది మంది మహిళల ప్రాణాలు బలిగొంది. ఇతర క్యాన్సర్ల మాదిరిగా కాదు. దీనిని నివారించడం సాధ్యమే. హెచ్‌పీవీ వ్యాక్సిన్ లేదా ముందస్తుగా గుర్తించడం అవసరం. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండే మార్గాలు ఉన్నాయి. అందరికీ అవగాహన కల్పిద్దాం' అని ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన పలువురు నెటిజన్లు మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ విమర్శిస్తున్నారు. 2011 వన్డే ప్రపంచకప్ టోర్నీ సందర్భంగా చేసిన ఓ ప్రకటనతో పూనమ్ చాలా పాపులర్ అయ్యారు. ఆమె వైవాహిక జీవితం కూడా వివాదాస్పద మైంది. భర్త శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నాడంటూ అప్పట్లో పోలీసులను ఆశ్రయించారు. ఆ తర్వాత వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. మోడల్‌గా కెరీర్ ఆరంభించిన పూనమ్ 2013లో 'నషా'తో బాలీవుడ్‌లో తెరంగ్రేటం చేశారు. పలు హిందీ సినిమాల్లో నటించిన ఆమె.. ప్రముఖ నటి కంగనా రనౌత్ హోస్ట్‌గా వ్యవహరించిన లాకప్ తొలి సీజన్‌లో పాల్గొన్నారు. పూనమ్ మరణం గురించి శుక్రవారం ఉదయం ఆమె ఇన్‌స్టా ఖాతాలో వ్యక్తిగత సిబ్బంది పోస్ట్ చేయడంతో ఈ వార్త ఇండస్ట్రీని షాకేకు గురి చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె వీడియో రిలీజ్ చేసింది. అయితే పూనమ్ ఎంచుకున్న తీరును నెటిజన్లు తప్పు పడుతున్నారు. దీనికి ఇంత డ్రామాలు అవసరమా అని ఏకి పారేస్తున్నారు.

## అటవీ ప్రాంతంలో చిరుత అనుమానాస్పద మృతి
### ఎల్కిచర్ల అటవీ ప్రాంతంలో ఘటన

**రంగారెడ్డి,ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):** అడవిలో చిరుత పులి అనుమానాస్పదంగా మృతి చెందింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం పెద్ద ఎల్కిచర్ల అడవిలో ఈ ఘటన చోటు చేసుకుంది. చిరుత పులి అనుమానస్పదంగా మృత్యు వాత పడిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. గత ఐదారు రోజుల క్రితమే.. చిరుత చనిపోయినట్లు ప్రాథమిక అంచనాగా అధికారులు గుర్తించారు. అటవీశాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని చిరుత కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఆ తర్వాత చిరుత పులి మృతికి కారణాలను పరిశీలిస్తున్నారు. పెద్ద ఎల్కిచర్ల పెద్దదవి 654 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ అడవిలో క్రూర మృగాలు ఉన్నట్టు గ్రామస్తులు చెబుతున్నారు. అయితే గొర్ల కాపరులకు చిరుత మరణించిన విషయం తెలుసుకొని గ్రామంలో ఈ సమాచారాన్ని చెప్పారు. దీంతో సమాచారం అందుకున్న అటవి శాఖ సిబ్బంది, పోలీసులు ప్రస్తుతం సంఘటనా స్థలాన్ని సందర్శించి సంఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. చిరుత పులి పోస్టుమార్టం అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపామని చెప్పారు. ఇదిలా ఉంటే క్రూరమృగాలు సంచరిస్తున్న ఈ అటవీ చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, అటవీశాఖ అధికారులు చిరుత పులులు జనావాసాల్లోకి రాకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు.

### పద్మశ్రీ దాసరి కొండప్పకు
## బలగం టీమ్ సన్మానం
### లక్ష రూపాయాల నజరనా

**హైదరాబాద్,ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):**అంతరించి పోతున్న కళలకు జీవం పోసేందుకు కేంద్రం కళాకారులను ఆదరించి ఇటీవల పద్మ అవార్డులు ప్రకటించింది. బుర్ర వీణ కళకు తన జీవితాన్ని అంకితం చేసి, ఆ కళ పరిరక్షణకు కృషి చేస్తున్న నారాయణ పేట జిల్లా, దామర్ గిద్ద మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు సినీ ప్రముఖుల నుంచి తెలంగాణ కళాకారుల వరకు ప్రశంసలు అందుతున్నాయి..సన్మానాలు జరుగుతున్నాయి.తాజాగా బలగం సినిమా చిత్ర బృందం దాసరి కొండప్పను కలిసి సత్కరించింది.

అంతేకాకుండా ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు లక్ష రూపాయలు బహుమతిగా అందజేశారు. ఆయనతో కాసేపు పాటను పాడించారు. బలగం సినిమాలో దాసరి కొండప్ప పాడిన అయ్యో శివుడా యేమాయె..యేనకటి దానికి సరిపోయే అయ్యో శివుడా యేమయే..యేనకటి దానికి సరిపోయింది పాట ప్రజల్ని ఎంతోగాను ఆకట్టుకుంది. బలగం సినిమా తెలంగాణ నాడిని..ప్లలెటూరి ప్రేమలని..ప్రతి ఇంట్లో బంధాలని..చాలా సహజంగా అందరికీ నచ్చేలా చూపి కళ్ళు తెరిపించింది. దీంతో చాలా మంది 'మీరే నా బలం..మీరుంటేనే నా బలగం' అనుకునేలా బలగం సినిమా చేసింది.

# డిసెంబర్ 9.. జనవరి 9 పోయింది..

సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు.

**కొట్లాడే ఎంపీలు కావాలి..**

**డూ డూ బసవన్నలు కాదు...**

29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్ గారిది అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. "మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... డూ డూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని

నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. కోసం అందరం వస్తాము. ప్రజల తీర్పే శిరోధార్య మన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబందు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్దిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)** రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానిం చడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకా గాంధీని ఏ హోదాలో ఆహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్ర మాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజా ధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరి గిన సభ ఖర్చెంత అని నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్లలో ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంతని ప్రశ్నించారు. తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతు న్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించాలని కోరుకు న్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే కోరుకుంటున్నారు' అని అన్నారు.'ప్రతి రోజూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు పార్టీ టికెట్లు ఇచ్చారు. అటువంటప్పు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా?' అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి 'యూటర్న్ సీఎం' అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నారని అన్నారు. ప్రభుత్వ హామీలపై 100 రోజుల తర్వాత ప్రజా క్షేత్రంలో ఖచ్చితంగా నిలదీస్తాం అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా తప్పులు తెలుసుకోవాలన్నారు. అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 500 గ్యాస్ పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలుస్తామని అంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాం ధీని ఏ హోదాలో పిలుస్తారని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్‌గానైనా గెలిచారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలిస్తే నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతామని కవిత స్పష్టం చేశారు. కుటుంబ పాలన అని కేసీఆర్‌పై ఏడ్చిన కాంగ్రెస్ 22 కుటుంబాలకు టికెట్ ఇచ్చిందని కవిత ఆరోపిం చారు. సీఎం రేవంత్ రెడ్డి నోటా ఇప్పటి వరకు జై తెలంగాణ అన్న మాట రాలేదని, అమరులకు కనీసం నివాళులు కూడా అర్పించలేదన్నారు. అమర జ్యోతి వద్దకు వెళ్ళే తీరిక కూడా లేదని విమర్శిం చారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెడతారా లేదా? అని ప్రశ్నించారు. బీసీ జనగణన చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు మీరు చేసిన నియామ కాల్లో ఎస్సీ, బీసీల వాట ఎంత అని నిలదీశారు. అందరినీ పిలిచినట్లే కంచ ఐలయ్యను తమ రౌండ్ టేబుల్ సమావేశానికి పిలిచామని కవిత అన్నారు. సీఎం దగ్గర మార్కులు కొట్టేయడానికి కంచ ఐలయ్య అలా మాట్లాడారని అన్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఇ కాంగ్రెస్ పార్టీ సభల కోసం ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నారని ఇది ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సోదరులు జిల్లా సమీక్షా సమావేశాల్లో ఏ హోదాతో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జ్యోతీరావు పూలే విగ్రహాన్ని పెడతారా పెట్టరా ముఖ్యమంత్రి తేల్చి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీకి ప్రత్యేక విమానాల్లో వెళ్తున్నారని, వీటిని డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని కవిత ప్రశ్నించారు.

# గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా
### మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)** రాష్ట్రంలోని గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజినీర్స్ అండ్ వర్క్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం బాధ్యత తీసుకుంటానని, వారిని సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా కాపాడు కుంటానని, ఆందోళన చెందవద్దని అని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ చీఫ్ ఇంజినీర్ ఈశ్వరయ్య, సంఘం అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గుల వెంకట రామిరెడ్డి, కార్యదర్శి రఘువీర్ ప్రసాద్ గుప్తా, జనరల్ మేనేజర్లు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**పొంగులేటితో కేరళ మంత్రి భేటి**

కేరళ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కె.రాజన్ కేరళ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ కార్యదర్శి సాంబశివరావ్, శనివారం తెలంగాణ మంత్రి పొంగులేటితో సచివాలయంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ స్కీమ్‌తో పాటు రెవెన్యూవిభాగం పనితీరు, వాటి వివరాలను పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, అకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయన మంత్రి అభిప్రాయపడ్డారు.

# బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలో అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు.'భారాసలో మానసిక క్షోభకు గురయ్యా. పార్టీలో నాకు సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే అవకాశమే దక్కడం లేదు. కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉంది. వారితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. పార్టీ విధివిధానాలు నచ్చట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సరికాదు. నేను 15 ఏళ్లు కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ కోసం పోరాడా. పరిచయాలు ఉన్నంత మాత్రాన పార్టీ మారతాననడం సమంజసం కాదు' అని ఆయన అన్నారు.

శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్నాను. నాకు చేసిన అవమానం మానసిక వేదనను, భరించలేని బాధను కలిగించింది. ప్రస్తుత పార్టీ విధివిధానాలు నచ్చడం లేదు. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అతి త్వరలో కేసీఆర్‌కు నా రాజానామా లేఖ పంపిస్తా. నాకు టికెట్ ఇవ్వకపోవడం కారణంగా మాదిగ సామాజికవర్గ అస్తిత్వం మీద దెబ్బపడింది. నా సామాజిక వర్గానికి క్షమాపణలు చెబుతున్నా. ఆరు నెలలుగా ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నాను. అధిష్టానం మాట్లాడుతుందని.. స్పందిస్తుందని ఎదురుచూశా. కానీ, ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినా... 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవమానం చేసినా... విధేయుడిగా ఉన్నానన్నారు. ముఖ్య నేతలు ప్రజలతీర్పు అంగీకరించకపోవడం కలిచి వేసిందని, క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ కరువైందన్నారు. స్థానిక, రాష్ట్ర నాయకత్వం లోపంతో కార్యకర్తలు, నాయకులు కష్టాల పాలవుతున్నారని, ప్రజా సమస్యలు కేసీఆర్ దృష్టికి తీసుకుపోయే పరిస్థితి ఈరోజుకీ లేదన్నారు. మాదిగ ఆస్థిత్వంపై దెబ్బ కొట్టేలా బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని తాటికొండ రాజయ్య ఆరోపించారు.ఇక మున్ముందు బీఆర్ఎస్‌కు మరింత గడ్డుకాలం తప్పదు. ఏ పార్టీలో చేరబోయేది త్వరలో ప్రకటిస్తా. నా అనుచరులు, సామాజిక వర్గ నేతలతో మరోసారి మట్లాడాలి' అని రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. కాగా తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రిగా రాజయ్య పనిచేశారు. ఆయన రాజీనామాతో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

# బిఆర్ఎస్ నేతల కళ్లు బైరు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)** ప్రియాంక గాంధీ చేతులమీదుగా మహిళలకు 500కే గ్యాస్ సింలిండర్ పథకం అమలు చేస్తే అడ్డుకుంటామని, నల్లబెలూన్లు ఎగురేస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంతకన్నా దుర్మార్గం మరోటి ఉండదన్నారు. ప్రియాంక కాంగ్రెస్ అగ్రనేత అన్న విషయం కవిత తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రియాంక కాలి గోటికి కూడా కవిత సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నా రని విమర్శించారు. అందుకే విమర్వలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రియాంకది త్యాగాల కుటుంబం అయితే.. కవితది అమరుల త్యాగాల మీద రాజభోగాలు అనుభవిస్తున్న కుటుంబమని ధ్వజమెత్తారు.ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం..బీఆర్ఎస్‌లా ప్రజాధనం దుర్వియోగం చేయలేదని చెప్పారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఎస్టేట్ గా భావించి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటున్న బీఆర్ఎస్ కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సాగు చేయని భూమికి రూ.14 లక్షల రైతుబంధు తీసుకున్నారు.. ఇలా కోట్లాది రూపాయల రైతుబంధు మింగిన వారెవరో కక్కిస్తామన్నారు. అసలైతన రైతులకు రైతుబంధు ఇస్తామని చెప్పారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత ఇంద్రవెల్లి సభ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ నిధులు ఎలా ఉపయోగించారని కవిత ప్రశ్నించారు. ఏ హోదాలేని ప్రియాంక గాంధీని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీని పిలిస్తే నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

### మేడారం జాతర పనులను
## పరిశీలించిన మంత్రి సీతక్క

మరమ్మత్తులకు బడ్జెట్ రిలీజ్ చేశామన్నారు. జాతర పనుల బిల్లులు ఇవ్వడంలో గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందన్నారు. పాత బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు ప్రస్తుత జాతర పనులను ఆపితే ఊరుకునేది లేదన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఫారెస్ట్ అనుమతులు లేకపోవడంతో కొన్ని రోడ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. మరో నాలుగు రోజుల్లో అన్ని రోడ్ల నిర్మాణాలు పూర్తవుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

### శ్రీవారి బ్రహ్మోత్సవాలు
## ఘనంగా నిర్వహించాలి

బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని వెల్లడించారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్స వం నుంచి 21 నాటి శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్య లు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఖచ్చితమైన ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ. 5 లక్షలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కవితది అదే ప్లాన్..

వారే అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇంద్రవెల్లి సభ దోహదపడిందని తెలిపారు.నిన్న ఇంద్రవెల్లి సభ పార్టీ కార్యక్రమమని.. దానికి పార్టీ నుంచి ఖర్చు పెట్టామని అన్నారు.తమను కవిత లెక్కలు అడుగుతోందని.. బీఆర్ఎస్ తొమ్మి దిన్నర సంవత్సరాల పాలన లెక్కలను తాము కవితని అడుగుతు న్నామని అన్నారు. పిల్లి కళ్లుమూసుకుని పాలు తాగినట్లు కవిత వ్యవహారం నడుస్తోందన్నారు. తమ హయాంలో కేసీఆర్ లాంటి తుగ్లక్ పాలన ఉండదని విమర్శించారు. కవిత తన స్థాయికి మించి మాట్లాడుతోందని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## నేడు కేబినేట్ భేటీ

ప్రవేశపెట్టనున్నారు. 12 నుంచి ఐదు రోజులపాటు సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన తరువాత తొలిసారి బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధాన పార్టీల నాయకులు వ్యవహారశైలి, వాడి, వేడి చర్చ జరిగే అవకా శముందని అంతా భావిస్తున్నారు. అసెంబ్లీకి ఎన్నికైన తరువాత గురువారం ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. నెల రోజులు కిందట నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పాల్గొనలేదు. సర్జరీ తరువాత కేసీఆర్ కోలుకోవడంతో పాటు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం కూడా చేసిన నేపథ్యంలో.. ఆయన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఇప్పటికే బిఆర్ఎస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వారు కూడా ఎదురుదాడి చేసేందుకు వివిధ అంశాలపై సిద్ధం అవుతున్నారు.

## మహబూబ్‌నగర్ .. నా అడ్డా
### మాజీ ఎంపి జితేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 3(ఆర్ఎన్ఎ):** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీలో ఎంపీ టికెట్ కోసం ఆశావాహులు తీవ్రంగా యత్నిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎంపీ టికెట్ తమకే అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయంటూ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్‌కు సంబంధించి బీజేపీ నేత,మాజీ ఎంపి జితేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. 'మహబూబ్‌నగర్ గడ్డ.. జితేందర్ రెడ్డి అడ్డా. మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ నాదే. నాకు ఢిల్లీ పెద్దల ఆశీర్వాదముంది. టికెట్ కోసం ఎవరైనా ప్రయత్నాలు చేసుకోవచ్చు. డీకే అరుణకు టికెట్ ఇస్తే.. ఆమెకు సహరించే విషయంపై అప్పుడు ఆలోచిస్తాను' అని చెప్పుకొచ్చారు. పార్టీ బలోపేతం కోసం తాను ఏం చేశానో పార్టీ పెద్దలకు తెలుసన్నారు. తన పనితనం ఆధారంగానే మహబూబ్‌నగర్ టికెట్ వస్తుందని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఎంపీగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి కృషి చేశానన్నారు. 'నా కుమారుడి ఇన్కం టాక్స్ వేరు. నా ఇన్కం టాక్స్ వేరే. నా కుమారుడికి

# ఇజ్జత్ కా సవాల్...

- చైర్మన్ సీటు పైనే ఆ ఇద్దరి కన్ను.
- రెండు శిబిరాల్లోనూ ఉద్రిక్తత.
- ఎంతకైనా తెగిస్తామంటూ హెచ్చరికలు.

**(క్యాతనపల్లి చైర్మన్ గిరి-8) :**
ఆటవిడుపుగా, ప్రశాంతంగా సాగిపోవాల్సిన అవిశ్వాస వ్యవహారం ఇజ్జత్ కా సవాల్ గా మారిందా... నమ్మించి మోసం చేశారంటూ పగ పెంచుకుంటున్నారా... హ్యాండ్ ఇచ్చిన వారి ఇంటి ముందు ఆందోళనకు చైర్మన్ అభ్యర్థి ప్లాన్ చేస్తున్నాడా... అటు ఇటు అయితే నేను కూడా ఊరుకోనంటూ చైర్మన్ కూడా బెదిరిస్తున్నదా... రెండు శిబిరాల్లో కూడా ఉద్రిక్తత చోటుచేసుకున్నదా... విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పై ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తున్నది . మరో రెండు రోజుల్లో అవిశ్వాస తీర్మానం జరగనున్న నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య పోరు ఎటు దారి తీయనున్నదోనని సర్వత్రా ఆందోళన నెలకొంది.
(రామకృష్ణాపూర్ నినాదం న్యూస్)

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం వ్యవహారం పరువు ప్రతిష్టల వైపు మళ్ళింది. పది రోజులుగా అనూహ్య మలుపులు తిరుగుతున్న ఈ వ్యవహారం మరో రెండు రోజుల్లో తేలిపోనుండగా.., రెండు శిబిరాలలోనూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్టు సమాచారం. అవిశ్వాసానికి మూలంగా పేర్కొంటున్న ఆ ఇద్దరు కౌన్సిలర్లు తమకు మద్దతు ఇవ్వకపోతే పరిస్థితులు వేరేగా ఉంటాయంటూ ఓ వర్గానికి చెందిన కౌన్సిలర్లు బెదిరింపులకు దిగుతున్నట్టు తెలుస్తున్నది. అందుకు సంబంధించి వ్యతిరేక శిబిరం వారికి సమాచారం చేరేలా ప్రణాళికలు చేసినట్లు కూడా తెలిసింది. ఈ క్రమంలో ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే అవిశ్వాస తీర్మానానికి రూపకల్పన చేసినట్లుగా బహిర్గతం అయింది. ఒకరిద్దరు స్వార్థం కోసం చేసిన వ్యవహారం ఇప్పుడు ఇరు వర్గాల కౌన్సిలర్లకు కూడా ఇజ్జత్ కా సవాల్ గా మారిందని చెప్పవచ్చు. పదమూడు మంది కౌన్సిలర్లు ఉన్న బిఆర్ఎస్ కు ఇద్దరి మద్దతు అవసరం ఉన్నందున కాంగ్రెస్ శిబిరం నుండి ఆ ఇద్దరి మద్దతు వచ్చేలా చివరి ఈ రెండు రోజులు గట్టి ప్రయత్నం చేయాలని,ఆ దిశగా అన్ని విధాల ప్లాన్స్ చేస్తున్నట్లుగా తెలిసింది. అవసరమైతే ఎగదోసి హ్యాండ్ ఇచ్చిన కౌన్సిలర్ ఇంటిముందు ఆందోళన చేయడానికి కూడా వెనుకాడ బోనంటూ అవిశ్వాస శిబిరం చైర్మన్ అభ్యర్థి అంటున్నట్లుగా కూడా తెలిసింది. ఇక కౌన్సిలర్లు బయటికి వచ్చిన తర్వాత అటూ ఇటూ అయి తాను చైర్మన్ కుర్చీ దిగాల్సి వస్తే తాను కూడా ఊరుకోబోనంటూ ప్రస్తుత చైర్మన్ కూడా వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ ఇద్దరి వ్యవహారంతో శిబిరాలకు చెందిన నాయకులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. నాలుగేళ్లు అధికారంలో ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్లు మెజారిటీ సభ్యుల మద్దతు లేకుండా కొనసాగడం సరి కాదని ఇప్పటికైనా వారు ఆలోచించి అవిశ్వాసానికి సహకరించాలని సీనియర్ ప్రజాప్రతినిధులు సలహా ఇస్తున్నారు. కానీ కుర్చీయే ప్రధానమని భావిస్తున్న వారికి ఇది రుచించడం లేదు. ఎవరికి వారే గట్టిగానే ప్రయత్నాలు చేస్తూ అవసరమైతే ఎంతకైనా తెగిస్తామంటూ మాట్లాడుతున్నట్లు కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది. కాగా ఇప్పటికే ప్రజలలో చులకనైన కౌన్సిలర్లు ఇకనైనా ఒక్కతాటిపైకి వచ్చి చర్చించుకోవాల్సిన అవసరం ఉందని పట్టణ యువతరం, సామాజిక వాదులు సూచిస్తున్నారు.

Bodhtree
బోధ్‌ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్
CIN: L74140TG1982PLC040516
రిజిస్టర్డ్ ఆఫీస్: టవర్-2, వింగ్ ఎ, మెలంగ్ టవర్స్, షేఖ్‌పేట్ నగర్, మాదాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్, తెలంగాణ-500081, ఫోన్ నెం. 040-42619840, ఫ్యాక్స్: 040-66222444, ఇ-మెయిల్: cosecy@bodhtree.com, వెబ్‌సైట్: www.bodhtree.com

పబ్లిక్ నోటీసు

గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్.సి.ఎల్.టి), హైదరాబాద్ బెంచ్ వారు అమోదించిన ఉత్తర్వులను అనుసరించి రిజల్యూషన్ ప్లాన్ అమలు పూర్తి చేయడానికి తేదీ 12 డిసెంబర్, 2023 ను చివరి తేదీ (రికార్డ్ డేట్)గా గతంలో ఇచ్చిన నోటీసుకు కొనసాగింపుగా నాటి నిబంధనలకు అనుగుణంగా మెస్సర్స్. బోధ్ ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్ కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు ఇట్టి కార్యాచరణ అమలు ను పూర్తి చేయడానికి, కార్యాచరణ సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని మరల ది. 14 ఫిబ్రవరి, 2024ను చివరి తేదీగా నిర్ణయించింది.
(ఎన్.సి.ఎల్.టి. అమోదించిన రిజల్యూషన్ ప్లాన్ నిబంధనల ప్రకారం ఇకపై 14 ఫిబ్రవరి, 2024 రికార్డ్ తేదీ గా పరిగణించబడుతుంది). ప్రస్తుతం కంపెనీలో ఉన్న కంపెనీ యొక్క షేర్ హోల్డర్ల పేర్లను సవరించడానికి/తొలగించడానికి మరియు ప్రస్తుతం ఉన్న పెయిడ్ అప్ క్యాపిటల్ (చెల్లించిన వాటా మూలధనం) ను రద్దు చేయడానికి ఈ తేదీ అనగా 14 ఫిబ్రవరి, 2024 ఏ చివరి తేదీ (రికార్డ్ డేట్)గా (ఎన్.సి.ఎల్.టి. అమోదించిన రిజల్యూషన్ ప్లాన్ నిబంధనల ప్రకారం) పరిగణించబడుతుంది. ఈ నోటీసులో ఉన్న సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bodhtree.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా బి.ఎస్.ఇ. లిమిటెడ్ వారి వెబ్‌సైట్ www.bseindia.comలో కూడా అందుబాటులో ఉంచబడింది.
బోధ్‌ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్ కోసం
డైరెక్టర్ల బోర్డు ఆదేశం ప్రకారం
సం/- సంతోష్ కుమార్ వంగపల్లి
హోల్ టైమ్ డైరెక్టర్
స్థలం: హైదరాబాద్
తేదీ: 03-02-2024

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)** ప్రజా సమస్యలు పరిష్కరేందుకు ఎల్లవేళల కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారంవెంకటాపురం డివిజన్లోని పలు కాలనీలలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో పలు కాలనీలలో పాదయాత్రలు చేస్తూ కాలనీలలో పర్యటించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ముఖ్యంగా కానాజీ గూడ ఇందిరా నగర్ లో త్రాగు నీటి సమస్య తో సతమతమవుతున్నారని కాలినివాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించకు చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. భూదేవి నగర్ పార్కులో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు ,భూదేవి నగర్ వాసులు పార్కులో టూల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, దేవయ్య గౌడ్, శ్రీనివాస్, మోసిన్ ,ప్రభాకర్ ,ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్ డోలి రమేష్, సాయికుమార్ రమా అమృత ఆషారాణి తదితరులు పాల్గొన్నారు

## హత్యలు అరాచకాలకు కేరాఫ్ పుట్ట మధు

- రౌడీ పుట్ట మధుకు గన్ మెన్ లు అవసరం లేదు
- హత్యల గురించి జడ్పీచైర్మన్ మాట్లాడటం హాస్యాస్పదం.
- వెన్నుపోటు, జంప్ జలానీ రాజకీయాలు నేర్పిందే మధు
- డిసిసి అధికార ప్రతినిధి,మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్

**మంథని ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :**
హత్యలు,అరాచకాలకు పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధే కేరాఫ్ అని, అంతటి రౌడీయిజం చేసే తనకు గన్ మెన్లు అవసరమా అని డిసిసి అధికారప్రతినిధి,నియోజకవర్గ మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ ప్రశ్నించారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మంథని ఎంపీపీ కొండా శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మంథని నియోజకవర్గం లో హత్యా రాజకీయాలు, గుండాగిరి చేస్తూ కోట్లల్లో ఆస్తులు కూడబెట్టుకున్నదెవరో మంథని ప్రజలకు తెలుసునన్నారు. అక్రమంగా భూములు సేకరించి అడ్డు వచ్చిన వారిని హతమార్చిన పుట్ట మధుకు నేడు ప్రాణ భయం రావడం శోచనీయమన్నారు. మంథని నియోజక వర్గంలో ఎంతో మంది ఎస్సీ బీసీలను హత్యలు చేయించిన చరిత్ర పుట్ట మధుకుందని సతీష్ తెలిపారు. పట్టపగలు న్యాయవాద దంపతులను చంపించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. న్యాయ వాద దంపతుల హత్యలలో జైలుకు వెళ్ళింది పుట్ట మధు మేనల్లుడు కాదా జడ్పీ చైర్మన్ హస్తం లేదా అని ప్రశ్నించారు. నమ్మిన వారిని వెన్నుపోటు పొడిచే విద్య ఆయననుండే చేర్చుకున్న టిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు అతనిపైననే ప్రయోగిస్తున్నారని సతీష్ తెలిపారు. ఇంతటి నేరప్రవృత్తి గల పుట్ట మధు కు గన్మెన్లు ఉండాల్సిన అవసరం ఏముందన్నారు.విశ్వాసం కోల్పోయిన జడ్పీ చైర్మన్ పైన అవిశ్వాసం పెడితే తప్పేంటని ప్రశ్నించారు. ఆనాడు తమ నాయకుడు దుద్దిల్లా శ్రీధర్ బాబుకు వెన్నుపోటు పొడిచిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. మంథని లో టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పుట్ట మధు మాట్లాడినవన్నీ అబద్ధాలేనని వాటిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.నియోజకవర్గంలో గత రాక్షస పాలన అంతమైందని ప్రజలు సంతోషంగా ఉంటే అది చూసి భరించలేక మా నాయకులు శ్రీధర్ బాబు పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. పదేండ్లలో హత్యలేలేవంటున్న కెటిఆర్ కుమంథని ప్రాంతంలో జరిగిన అనేక దళిత, బీసీల బ్రాహ్మణుల హత్యలు కనిపించలేదా అని అని సతీష్ ప్రశ్నించారు.ఈ హత్యల వెనుక పుట్ట మధున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసని ఆయన ఆరోపించారు.అంతేగాకుండా గిట్టనివారిపై అనేక అక్రమ కేసులూ బనాయించారని సతీష్ గుర్తుచేసారు.మంథని ఎంపీపీ కొండా శంకర్ మాట్లాడుతూ తమ నాయకుడు శ్రీధర్ బాబు 100 కోట్లు ఖర్చుపెట్టి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాడని పుట్ట మధు ముందురోజు సభలో అనడాన్ని తాము తీవ్రంగ ఖండిస్తున్నామన్నారు. డబ్బులు ఖర్చు పెట్టింది ఎవరో ప్రజలందరికీ తెలుసునని, ఎవరి వద్ద వందల కోట్లు ఉన్నాయో కూడా ప్రజలు గుర్తిస్తున్నట్లు చెప్పారు.పార్టీ మారినప్రజా ప్రతినిధులు డబ్బులకు అమ్ముడుపోయారని చెప్పటం జడ్పీ చైర్మన్ అవివేకానికి నిదర్శనమన్నారు. తమ నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు చదువుకున్న,ఉన్నత విలువలతో కూడిన వ్యక్తని ఎంపిపీ తెలిపారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు పైన విశ్వాసం కోల్పోయిన తమలాంటి ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీని వీడి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.ఇప్పటికైనా జడ్పీ చైర్మన్ మధు తన పద్ధతి మార్చుకొని తనను నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని సూచించారు. మరోసారి తమ నాయకుని పైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వి కే రవి, చొప్పకట్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
ఆనంద్‌బాగ్ బ్రాంచ్
ప్లాట్ నెం. 1 & 2, అనంతసరస్వతి నగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, ఆనంద్‌బాగ్,మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయదమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆనంద్‌బాగ్ బ్రాంచ్,** ప్లాట్ నెం.1 & 2, అనంత సరస్వతి నగర్, ఆనంద్‌బాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047 వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 06.11.2023** ప్రకారము రుణగ్రహీతైన **శ్రీ పాకాల సుధాకర్, తండ్రి: పి. భూమయ్య,** ప్లాట్ నెం. 174, రాజ్‌సుఖ్ నగర్, నాగారం, కీసర మం॥, రంగారెడ్డి జిల్లా-500083 & **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి బ్యూల రాణి పాకల్, భర్త: పి. సుధాకర్,** ప్లాట్ నెం. 174, రాజ్‌సుఖ్ నగర్, నాగారం, కీసర మం॥, రంగారెడ్డి జిల్లా-500083 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 8,91,928.00 (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే + వసూలు చేయని వడ్డీ & ఇతర చార్జీలు)**ను నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **30.01.2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 8,91,928.00** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

రంగారెడ్డి జిల్లా, కీసర మం॥, నాగారం గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, రాజ్‌సుఖ్ నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 142లో గల ప్లాట్ నెం. 174 భాగము (తూర్పు వైపు)లోని 100 చ॥గల విస్తీర్ణములో 750 చ॥అ॥ల ప్లింత్ ఏరియాలో ఆర్‌సిసి రూఫ్‌తో నిర్మించిన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** సర్వే నెం. 141, **తూర్పు:** సర్వే నెం. 175, **పడమర:** ప్లాట్ నెం. 174 భాగము.

తేది: 30.01.2024, అధీకృత అధికారి,
ప్రదేశం: ఆనంద్‌బాగ్, హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేస్ట్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి బిల్డింగ్, కమ్యూటర్స్ ఎమెనిటీ సెంటర్, కోఠి, హైదరాబాద్-500095, టెలిఫోన్: 040-24651352/1325, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

స్వాధీనం నోటీసు (రూల్-8 (1))
(స్థిరాస్తి కొరకు)

**రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా: 1) శ్రీ షేక్ ఇబ్రహీం, తండ్రి శ్రీ షేక్ హుస్సేన్,** ఫ్లాట్ నెం. జి-2, గ్రౌండ్ ఫ్లోర్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నెం. 6-279/26, కాకతీయ నగర్, చింతల్, కుత్బుల్లాపూర్ గ్రా॥, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055 మరియు ఫ్లాట్ నెం. 06-279/26 నుండి 29/203, 2వ అంతస్తు, "కాకతీయ రెసిడెన్సీ", కుత్బుల్లాపూర్ గ్రా॥, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ సెక్యూరిటీ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రేస్ట్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాదు** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 23.11.2023** తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం నోటీసు నందు తెలియజేయబడిన బకాయి మొత్తం **తేది: 23.11.2023 నాటికి రూ. 23,93,884/- (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై మూడు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు & చార్జీలు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
రుణగ్రహీత/హామీదారులు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 8వ నిబంధనతో చదవబడిన రూల్స్, 2002 కింద తనకు అందించబడిన అధికారాలను ఉపయోగించి దిగువ సంతకం చేసిన వ్యక్తి ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని **01 ఫిబ్రవరి, 2024**న స్వాధీనం చేసుకున్నట్లుగా రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఈ నోటీసు తెలియజేయడం జరుగుతున్నది.
ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలు ఇట్టి ఆస్తితో వ్యవహరించవద్దని, ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు జరిపిన ఎడల **01.02.2024** తేదీ నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన రుణ బకాయి మొత్తం **రూ. 22,86,293/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల తొంభై మూడుమాత్రమే)** మరియు ఇతర వర్తించే ఖర్చులు మరియు ఛార్జీలకు లోబడి ఉంటుందని ఈ నోటీసు ద్వారా తెల్పడమైనది.
రుణగ్రహీతలు/హామీదారులు తమ సురక్షితమైన ఆస్తులను తిరిగి పొందడానికి, తమకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను చదువుకొని ఉపయోగించుకోవచ్చునని తెలుపనైనది.

స్థిరాస్తుల వివరణ

తెలంగాణ-500055, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, కాకతీయ నగర్ వద్ద సర్వే నెంలు. 41,42,43 & 46లో గల ప్లాట్ నెంలు. 26,27,28 & 29లలో నిర్మించిన "కాకతీయ రెసిడెన్సీ"లోని రెండవ అంతస్తులో గల ఫ్లాట్ నెం. 06-279/26 నుండి 29/203 వరకు గల నివాస ఇ.నెం. 6-279/26, 6-279/28 & 6-279/29 యావదాస్తి. **సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం:** మెట్లు, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.

తేది: 01.02.2024, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, హైదరాబాద్

## సీ ఆర్ ఎం పి పనులపై

# అసహనం వ్యక్తం చేసిన కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):**
సీఆర్ఎంపి కింద ముఖ్యమైన రోడ్ల బాగోగులు చూడాల్సిన ఏజెన్సీ నిర్లక్ష్యం వల్ల నీళ్లు నిలవడం, రోడ్లు పాడైపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సీఆర్ఎంపి పనులపై అసహ్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసికి ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన పనులను చేయటం లేదని ఆర్ కె నగర్ అండర్ బ్రిడ్జి వద్ద నీళ్లు రెండు రోజులుగా నిలవడం పట్ల శనివారం అధికారులు ఎస్ ఈ అనిల్ రాజు, ఏఈ దీపక్ ల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే గుత్తేదారునికి నోటీసులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## నినాదం కథనానికి వెంటనే స్పందించిన అధికారులు ..

**పెనుబల్లి ఫిబ్రవరి3( నినాదం న్యూస్)**
నరకానికి నకళ్ళు... ఇవే కథనానికి స్పందించిన అధికారులు వెను వెంటనే రోడ్డు పై పడి ఉన్న కంకర రాళ్ళను తొలగించారు. పెనుబల్లి మండల పరిధిలోని వి యం బంజర్ రింగ్ సెంటర్లో నిరంతరం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. అలాగే క్రషర్ నుండి ఓవర్ లోడ్ తో కంకర్ టిప్పర్లు రింగ్ సెంటర్లో ఓవర్ కటింగ్ తో తిరగడంతో కంకర రాళ్లు విచ్చలవిడిగా రోడ్డుమీద పడిపోయి వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నాయి. వి యం బంజర్ రింగ్ సెంటర్ జాతీయ ప్రధాన రహదారి కావడంతో రద్దీ సాధారణంగానే ఎక్కువగా వుంటుంది రోడ్డుపై పడి ఉన్న కంకర రాళ్ల పై ప్రయాణించాలంటే క్షణక్షణం ప్రాణం అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణించాల్సి వచ్చేది. అదే ద్విచక్ర వాహనదారుల పరిస్థితి అయితే అగమ్య గోచరంగా మారేది... నినాదం దినపత్రిక రోడ్డుపై పడి ఉన్న కంకర దృశ్యాలను చిత్రీకరించి నరకానికి నకళు ళ్ళు...ఇవే అనే శీర్షిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం వెంటనే సమస్యను అధికారులు స్పందించి పరిష్కరించడంతో స్థానికులు "నినాదం" దినపత్రిక కు హ్యాట్సప్ చెపుతూ... ప్రజా క్షేత్రంలో దాగివున్న సమస్యలను వెలికి తీయాలని కోరుకుంటూ... సంతోషం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక పాలన అధికారుల పాలన మొదలైన మొదటి రోజే సమస్యను పరిష్కరించడం పై వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

### రాజకీయాల్లో రాణించిన

## నటులు అరుదు !

సినీపరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి..అధికారం చేపట్టి, ప్రజల్లో ప్రభావం చూపిన వారు చాలా తక్కువ మందే ఉన్నారు. తమిళనాట ఎంజి రామచంద్రన్ ఇలా ప్రజల మనిషిగా నిలబడ్డారు. తరవాత జయలలిత కూడా అదేకోవలో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. చిత్రపరిశ్రమ నుంచే వచ్చిన కరుణానిధి కూడా తమిళ నాట ప్రభావం చూపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు కూడా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిరంజీవి కూడా ప్రజాప్రస్థానం పెట్టి తరవాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడాయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా జనసేనతో ఎపిలో దూసుకుపోతున్నారు. అయితే ప్రజల్లో విపరీతమైన ప్రభావం చూపగలిగిన వారు చాలా తక్కువమందే ఉన్నారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాడని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావడ మనేది కొత్తేమీ కాదు. ఎందుకంటే సినిమాలకు, రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక మంది నటులు రాజకీయరంగ ప్రవేశం చేసి, ప్రజాసేవ చేశారు. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వెండితెరను ఏలిన చాలామంది కథానాయకులు, తర్వాతి కాలంలో రాజకీయాల్లో నాయకు లుగా ఓ వెలుగు వెలిగారు. వారిలో కొందరు సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్తే, మరి కొందరు ఇతర పార్టీలలో చేరి రాణించారు. మన దేశంలో అత్యధికంగా తమిళనాడు రాజకీయాల్లోనే సినీ తారల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొత్త పార్టీ ప్రకటించ డంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. అన్నాదొరై, ఏంజీఆర్, జయలలిత, కరుణానిధి, నుంచి కమల్ హాసన్, విజయ్ వరకూ.. రాజకీయాల్లోకి వచ్చిన తమిళ నటులు కొందరే తమ ప్రభావం చూపారు. కంజీవరం నటరాజన్ అన్నాదురై.. స్వతంత్ర భారత దేశంలో కొన్ని తమిళ సినిమాల్లో హీరోగా నటించ డంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్‌గా కూడా వర్క్ చేశారు. పెరియార్ ఇ.వి.రామస్వామికి అనుయాయిగా పేరున్న ఆయన, ద్రవిడ కళగం పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ప్రత్యేక ద్రవిడ రాష్ట్ర ఉద్యమానికి, రాజకీయాలకు సినిమాలని వాడుకున్నారు. అయితే పెరియార్‌తో తలెత్తిన అభిప్రాయాభేదాల కారణంగా బయటకి వచ్చి, 1949లో 'ద్రవిడ మున్నేట్ర కళగం' (డిఎంకె) పార్టీని స్థాపించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అన్నాదొరై చరిత్రకెక్కారు. నడిగర్ తిలకం' శివాజీ గణేశన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. డీఎంకే పార్టీలో చేరిన శివాజీ.. అప్పట్లో తిరుపతి ఆలయాన్ని సందర్శించడంపై విమర్శలు రావడంతో బయటకు వచ్చి, తమిళ నేషనల్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ హయాంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1988-1989 కాలంలో సొంతంగా తమిళగ మున్నేట్ర మున్నాని అనే రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళ సినీ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తి మరుదూర్ గోపాలన్ రామచంద్రన్. 1953 వరకు కాంగ్రెస్‌లో ఉన్న ఎంజీఆర్, అన్నాదొరై స్ఫూర్తితో డీఎంకేలో చేరారు. అయితే కరుణానిధి డీఎంకే

నాయకత్వ బాధ్యతలు చేపట్టి సీఎం అయిన తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంజీఆర్‌ను బహిష్కరించారు. ఆ తర్వాత అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం ఎఐడిఎంకె పార్టీని స్థాపించారు. 1977 - 1987 మధ్య కాలంలో రెండుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా చేసి, మరణించే వరకు ఆ పదవిలో ఉన్నారు. మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఎంజీఆర్ సతీమణి జానకి రామచంద్రన్ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎంజిఆర్ మరణం తరవాత సిఎం అయ్యారు. తరవాత ఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పురట్చి తలైవి జయలలిత తమిళ రాజకీయాల్లో పెను సంచలనమనే చెప్పాలి. అన్నాడీఎంకే కు ఏకైక నాయకురాలిగా ఎదిగారు. 1991 - 2016 మధ్య కాలంలో జయలలిత ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొన్నేళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన కెప్టెన్ విజయ్ కాంత్, 2005లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించారు. 2011 నుంచి 2016 వరకు ప్రతిపక్ష నేతగా కూడా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు కానీ, తన పార్టీని అధికారం లోకి తీసుకురాలేకపోయారు. విజయకాంత్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. సీనియర్ నటుడు శరత్ కుమార్ సైతం రాజకీయాల్లో ప్రవేశించారు. 2007లో తమిళనాడులో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి అనే సొంత పార్టీని స్థాపించాడు. రాజకీయవేత్త కె. కామరాజ్ విలువలను పాటిస్తామని ప్రకటించుకున్నాడు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న విశ్వ నటుడు కమల్ హాసన్.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. సీనియర్ నటి ఖుష్బు గత 14 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాల్లో ఉన్నారు. 2010లో డీఎంకేలో పార్టీలో చేరి, నాలుగేళ్లలోనే కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు. ఆ తర్వాత 2020లో బీజేపీలో చేరి, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. మరో సీనియర్ నటి గౌతమి సైతం పాలిటిక్స్ లోకి వచ్చారు. 1997 నుంచి భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు. దివంగత కరుణానిధి మనవడు, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లో ఉన్నారు. గత ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి డీఎంకే పార్టీ భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఎంఎల్‌ఏగా గెలిచి తమిళనాడు శాసనసభలో అడుగుపెట్టారు. కోలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన దళపతి విజయ్ కూడా ఇప్పుడు పాలిటిక్స్ లో ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ప్రచారంలో ఉన్న వార్తలను నిజం చేస్తూ, ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కళగం' అనే పేరుతో సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. ఇకపోతే రాధా రవి, సీమాన్, టి. రాజేందర్, తంబి రామస్వామి, కరుణాస్, ఎంఆర్ కృష్ణన్ వంటి పలువురు సినీ ప్రముఖులు కూడా రాజకీయాలలో ఉన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా పాలిటిక్స్ లోకి రావాలని భావించారు. అయితే తన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చివరి నిమిషంలో తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.

# భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

- స్వయంగా ఫోన్ చేసిన ప్రధాని మోడీ
- అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని
- దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత
- అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపుతిప్పిన సారథి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి3 (నినాదం న్యూస్) :** రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్రతతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఆయన అసమానమైన కృషి చేశారని ప్రశంసల జల్లు కురిపించారు. ఆయనతో మాట్లాడి, ఆయ నుంచి పాఠాలు నేర్చుకోవడానికి తనకు లెక్కలేనన్ని అవకాశాలు లభించడం ఎల్లప్పుడు గొప్ప అదృష్టంగా భావిస్తానని మోదీ చెప్పారు. అద్వానీకి ముందు ఇటీవలే కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించారు. బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. ఇకపోతే ఎల్‌కే అద్వానీ బీజేపీకి అత్యధికకాలం అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత వహించారు. 1980లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగారు. ఇక అటల్ బిహారీ వాజ్‌పేయి సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన 90వ దశకంలో బీజేపీ ఎదుగుదల కోసం ఎల్‌కే అద్వానీ విశేష కృషి చేశారు. 2002-04 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారు. అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ విభజన తర్వాత భారత్‌కు వలస వచ్చిన అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. 1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలవడంతో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.

1980లో అద్వాణీ సహా కొంతమంది జన సంఘ్‌ను వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయీతో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి భాజపా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వాణీ గెలిచారు. 2004 ఎన్నికల్లో భాజపా ఓటమిపాలవ్వడంతో అద్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో భాజపా ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీ నగర్ నుంచి గెలుపొందిన అద్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అద్వానీకి భారతరత్న ప్రకటనతో బిజెపి శ్రేణుల్లో ఆనందోత్సాహం వెల్లివిరిసాయి.

# ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు

### ఇడి విచారణలపై విపక్ష నేతల ఆందోళన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(నినాదం న్యూస్):** రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బఇజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు ఏడు గంటలకు పైగా ప్రశ్నించి, అరెస్ట్ చేయడం బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవడం దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి వీరిని లక్ష్యంగా చేసుకుంది. బీహార్లో మహాకూటమి ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగి బిజెపి పంచన చేరిన మరుసటి రోజే ఇడి విచారణ పక్రియ ప్రారంభం కావడం గమనార్హం. సిబిఐ నమోదు చేసిన కేసు ఆధారంగా తేజస్వీ తండ్రి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కూడా ఇటీవలే ఇడి నోటీసులు జారీ చేసింది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి లాలూ సాగిస్తున్న పోరాటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. ఈ

నేపథ్యంలోనే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు ఇడి దాడులను అడ్డుకోవడంతో పాటు, ఆ సంస్థ సిబ్బందిపై కేసులు నమోదు చేశాయి. తాజాగా జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఇడి అధికారులు తన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారంటూ కేసు దాఖలు చేశారు. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దీనిపై ఉమ్మడిగా పోరాడాల్సి ఉందని సిపిఎం నేత సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు.

# షర్మిలపై అసభ్య పోస్టులపై స్పందించరా..

### షర్మిల సేవలను విస్మరించిన జగన్..మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్,ఫిబ్రవరి3(నినాదం న్యూస్):** షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదు' అని ఆరోపణలు చేస్తూ వచ్చిన పోస్టర్లపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారని.. సొంత చెల్లికి అవమానం జరుగుతుంటే జగన్‌కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. షర్మిల, సునీతలపై జగన్‌కు గౌరవం లేదన్నారు. సొంత చెల్లెళ్ళపై ప్రేమ లేని జగన్ మహిళా సాధికారత అని ముచ్చట్లు చెబుతారని మండిపడ్డారు. షర్మిలపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనని బెదిరిస్తున్నారని వివేకా కూతురు బాధపడుతోందన్నారు. కాంగ్రెస్ లేకపోతే జగన్ ఎక్కడ ఉండేవారని వి.హనుమంతరావు ప్రశ్నించారు. షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని ఆరోపణలు చేస్తూ పోస్టర్స్ వేస్తుంటే జగన్ సైలెంట్‌గా ఉండడం ఏంటని నిలదీశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల అన్నకి సపోర్ట్ చేశారని.. ఆయన సిఎం కావడానికి తనవంతుగా ప్రచారంతో కృషి చేశారని అన్నారు. అయితే రాజకీయాల కోసం జగన్ ఇంత దిగజారుతారా అంటూ విమర్శించారు. షర్మిలపై ఇలాంటి పోస్టర్స్ వేస్తుంటే బాధగా ఉందన్నారు. ఇప్పటికైనా చెడు సంప్రదాయాలని జగన్ పక్కన పెట్టాలని హితవుపలికారు. పవర్ ఉందని జగన్ ఎగిరెగిరి పడితే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జగన్ తన సొంత చెల్లెలిపై కక్ష సాధింపు మానుకోవాలన్నారు. సునీత న్యాయం కోసం పోరాడుతోందని తెలిపారు. షర్మిలపై పోస్టర్స్ వేసిన వాళ్లపై జగన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు చెల్లికి అవమానం జరుగుతున్నా జగన్ పట్టించుకోవడం లేదని.. రేపు తల్లికి అవమానం జరిగినా పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఏపీకి వెళ్ళగానే జగన్‌కు భయం పట్టుకుందన్నారు.

### తెలంగాణ రాకుంటే

## రేవంత్ ఎక్కడ?

### తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా

### దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్

### భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

**భద్రాచలం,ఫిబ్రవరి3(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే అబద్ధమేనని హరీశ్ రావు ఆరోపించారు. అసెంబ్లీలోనూ అబద్దాలే.. ఆదిలాబాద్ లోనూ అబద్దాలేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చింది బీఆర్ఎస్సే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దానోజ్ శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్

# పారిశుధ్యనిర్వహణ, తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టండి

- ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యతగా పని చేయాలి
- గ్రామ సభలు సజావుగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్ ):** గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామ పాలనకు సంబంధించి అన్ని విషయాలపై అవగాహనతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కొత్త పనిని సంతోషంతో చేయాలన్నారు. కొత్త విధులలో భాగంగా విలేజ్ విజిట్ చేయాలని,గ్రామం మొత్తం నడుచుకుంటూ తిరిగితే గ్రామ పరిస్థితి తెలుస్తుందని, ఏ పనులు చేయాలి, ఏ సమస్యలు వున్నాయి అన్నది అర్థమవుతుందన్నారు.అప్పుడే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని, ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరుగుదొడ్లు శుభ్రం చేయించాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీల దేనన్నారు.గ్రామంలోని చెత్తను డంపింగ్ యార్డు కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో గల సెగ్రిగేషన్ షడ్స్ వినియోగంలోకి తీసుకురావాలన్నారు.పొడి చెత్త అమ్మకం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఎక్కడా గ్రామాలలో తాగు నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని, ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మార్చి 31 లోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు కావాలని సూచించారు.ఆయా గ్రామ పంచాయితీ లో గల పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకాధికారి సందర్శించి,కనీస మౌలిక సదుపాయాలు వున్నది,లేనిది పరిశీలించి,అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కమ్యూనిటీ అసెట్స్ పై దృష్టి సారించాలని,మంజూరైన పనులు పూర్తి చేయించాలని,ప్రారంభం కాని పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామ సభలు సజావుగా నిర్వహించాలని సూచించారు. అంతకు ముందు శిక్షణ లో భాగంగా పంచాయతీ రాజ్ ఆక్ట్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులు,బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డి పి ఓ సురేష్ మోహన్,జెడ్ పి సి ఈ ఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

## యు ఆర్ ఎస్ ఈ షరీఫ్ సందళ్ వేడుకల్లో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పిపి నగర్‌లో ఆసిఫ్, అతని మిత్రబృందం ఏర్పాటుచేసిన యుఆర్ఎస్ ఈ షరీఫ్ సందల్ వేడుకలలో టిపసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సందల్ సమర్పించుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

**అల్వాల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సవిత అనిల్ కిషోర్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో అభిమానులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ఎమ్మెల్యే కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ నియర్ నాయకులు బద్ద%శీ% పరశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, శివ, శ్రీనివాస్, ప్రభాకర్ మోసిన్ దేవయ్య గౌడ్, అమృత, రమాదేవి, ఆశా రాణి, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## యాప్రాల్‌లో యాదే పాజల్ 42వ ఉర్స్ ఆరాధన ఉత్సవాలు ప్రారంభం

**అల్వాల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** యాప్రాల్‌లోని అప్ప గారి ఆశ్రమంలో ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం శని ఆదివారాలు రెండు రోజులపాటు యాదే పాజిల్ ఉర్స్ ఘనంగా ఉత్సవాలు జరుపబడతాయి. శ్రీశ్రీ సద్గురు హజరత్ ఖాజా మహమ్మద్ షరీఫ్ సాబేర్ చిషి గారి 16వ ఆరాధన జరుగును. కార్యక్రమమునకు సిద్దిపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సద్గురు ఖాజా మహమ్మద్ హఖీం షరీఫ్ చిషి గారి ఆధ్వర్యంలో జరుగును. ఈ కార్యక్రమానికి నగర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం రాత్రి జెండా మరియు గంధమాల ఊరేగింపు భజనలు జరుపబడును. ఈరోజు ఉదయం 9 గంటల నుండి ఖతముల్ ఖురాన్ వేదాంతి భరిత భజనలు జరుగుతాయని భక్తుల సౌకర్యార్థము అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యతని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. గత నెల రోజుల నుండి వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చేపట్టిన ఒక మహోత్తర కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్ ఎక్స్ అని ఎస్పీ అభిప్రాయ పడ్డారు. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ, మైనింగ్, నిర్మాణరంగం, కర్మాగారాలలో, హోటల్స్ లో, రైల్వే, బస్ స్టేషన్‌లు, భిక్షాటన వంటి అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని, బాల కార్మికులుగా కొనసాగిన వారు భవిష్యత్‌లో ఉన్నతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశాలు సన్నగిల్లుతాయని ఎస్పీ అన్నారు. ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ – ఎక్స్‌లో భాగంగా బాలలను కార్మికులుగా పెట్టుకున్న యాజమానులపై 27 కేసులను నమోదు చేసి, 55 మంది బాలలకు, 11 మంది బాలికలకు మొత్తంగా 66 మందికి, బాల కార్మిక వ్యవస్థ నుండి విముక్తి కల్పించడం జరిగిందని అందుకు కృషి చేసిన ప్రతి ఒక్క అధికారిని, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

## ప్రత్యేక అధికారులు సమర్ధవంతంగా సేవలు అందించాలి

- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి
- ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ఈ నెల 7 నుండి 15 వరకు పంచాయతీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్) :** గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు తమ విధులు బాధ్యతగా నిర్వర్తించి ప్రజలకు సమర్ధ వంతంగా సేవలందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హన్మంతరావు లతో కలిసి మంత్రి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు అంకితభావంతో పనిచేస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లకు వారి అధికారాలు, బాధ్యతలు తెలియడానికి వీలుగా ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా, ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, క్లోరినేషన్, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు వంటి ప్రతి అంశంపై దృష్టి సారించాలన్నారు. వీటితో పాటు మొక్కల పెంపకం, తడి–పొడి చెత్త వేరుచేయడం, నర్సరీల నిర్వహణ, పన్ను వసూళ్లు వంటి బాధ్యతలను పక్కాగా నిర్వర్తిస్తూ, ఆయా పనులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు.ఈ నెల 7 నుండి 15 వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

యువత,మహిళలను,ప్రజలను స్పెషల్ డ్రైవ్‌లో భాగస్వాములను చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, పర్యావరణాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి హామీ పథకాల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలోని 647 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించామని, ఆయా ప్రత్యేక అధికారులు విధులలో చేరారని,వారికి ఈ రోజు పంచాయతీరాజ్ ఆక్ట్ , ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధులపై శిక్షణ ఇచ్చామని మంత్రికి తెలిపారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని విధాల ముందస్తు ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, గ్రామపంచాయతీలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జెడ్పి సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ ,పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి దిశా, నిర్దేశం చేశారు. స్పెషల్స్ శానిటేషన్ డ్రైవ్ లో రోజువారి చేపట్టాల్సిన ఆయా కార్యక్రమాల గురించి వివరించారు. అందులో అందరినీ భాగస్వామ్యం చేయాలని, షెడ్యూల్ మేరకు రోజు వారి చేయాల్సిన కార్యక్రమాలు చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిపిఓ, డిఆర్డిఓ, జెడ్పి సీఈవో, మిషన్ భగీరథ ఎస్ ఈ, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## వంశీ చంద్ రెడ్డిని కలిసిన టీపీసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్

**మహేశ్వరం, ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్):** సిడబ్ల్యుసిజి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు ప్రగతి కోసం పాలమూరు న్యాయ్ యాత్ర దిగ్విజయంగా కొనసాగుతున్న నెపత్యం లో వంశీ చంద్ రెడ్డి గారికి టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మక్తల్,నారాయణ పేట్ యాత్ర విరామ సమయంలో కలిసి శుభాకాంక్షలు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశం లో రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర తరువాత భారత్ న్యాయ్ యాత్ర చేపట్టిన నేపత్యం లో దానికి అనుగుణంగా కొనసాగింపుగా వంశీచంద్ రెడ్డి గారు పాలమూరు ప్రగతి కోసం పాలమూరు న్యాయ్ యాత్ర చేపట్టారన్నారు ఈ యాత్ర ఏడు నియోజకవర్గాలు పాలమూరు పార్లమెంట్ మొత్తం తిరుగుతారు అన్నారు ఇప్పటికే మక్తల్ నియోజకవర్గం పూర్తి అయ్యిందన్నారు ప్రజల నుండి పూర్తిగా మద్దతు లభిస్తుంది అన్నారు ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు యాత్ర లో వంశీచంద్ రెడ్డి గారు రాష్ట్రం లో అధికారం లోకి వచ్చాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి గా నెరవేరస్తుంది అని మహబూనగర్ పార్లమెంట్ గేలేస్తే త్రాగు నీరు, సాగు నీరు తో పాటు మరింత అభివృద్ధి జరుగుతుంది అని వంశీచంద్ రెడ్డి ఇచ్చే ఉపన్యాసలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు రాబోయే ఎంపీ ఎన్నికల్లో అందరూ ఎమ్మెల్యే లు, పార్టీ నాయకులు వంశీచంద్ కె టికెట్ ఇవ్వాలని కోరారు. అన్నారు వంశీచంద్ రెడ్డి మహబూబ్ నగర్ లో భారీ మెజారిటీతో గెలుస్తాడు అని వంశీ చంద్ రెడ్డి ఎంపీ గా గెలిస్తే విద్య, ఉద్యోగ, కర్షకులకు, కార్మికులకు రైతులకు ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, హీరా సింగ్, తులిసిరామ్, రాము నాయక్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ పరిధి సంపత్ చిత్తారి కాలనీలో శనివారం కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. కాలనీలో డ్రైనేజ్ వాటర్, సీసీ రోడ్లు వేయడం, కొత్త సీవరేజీ లైన్ వేయడం, ఫేజ్ మార్పు వంటి అంశాలను ప్రస్తావించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి అవసరమైన పనులు చేయాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ రంజిత్ రెడ్డి, జలమండలి శేఖర్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, మహేష్, సుమన్, సందీప్, అంజయ్య, జామ మహేందర్, సాయి, లత, సింధు, ప్రియా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెను తీర్చిదిద్దాం

- రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తాజా మాజీ సర్పంచులకు ఘన సత్కారం

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** ప్రజాస్వామ్యంలో పదవులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే ప్రజల ఆశీర్వాదం పొందవచ్చని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో.. తాజా మాజీ సర్పంచులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులను శాలువా, మేమెంటో తో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో ఐదు సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో ఐదు, ఆరు నెలల పాటు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని, అప్పటివరకు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి బాధ్యతతో పనిచేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రతి పల్లెను ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా జనాభా సంఖ్య కు అనుగుణంగా ప్రతినెల నిధులు విడుదల చేస్తూ మౌలిక కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా జాతీయస్థాయి అవార్డులు సైతం తెలంగాణ పల్లెలు అందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులో ఆకస్మికంగా పర్యటించిన కేటీఆర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మల్కాజ్గిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ మార్కెట్లో ఆకస్మికంగా పర్యటించి వ్యాపారులతో మాట్లాడుతూ సాధక బాధకాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు బజార్లోని కూరగాయలు, జువెలరీ, ఫ్యాన్సి డ్రెస్ షాపులలో పర్యటించారు.ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు తరచూ కరెంటు కోతలతో, మంచినీటి సమస్యతో ఉక్కిరబిక్కిరి అవుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన బిఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో తిరిగి గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ టిక్కెట్ పొంగులేటి ప్రసాదరెడ్డికి ఇవ్వాలి

● చెన్నారం మాజీ సర్పంచ్ మానుకొండ శ్రీనివాసరావు

**పాలేరు, జనవరి 03(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం ఖమ్మం ఎంపీ టిక్కెట్ రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడయిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి కె అధిష్టానం కేటాయించాలని చెన్నారం మాజీ సర్పంచ్ మానుకొండ శ్రీనివాసరావు అధిష్టానానికి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో సోనియా గాంధీ పోటి చేస్తే సంతోషం అని సోనియా గాంధి పోటి చేయని పక్షంలో పేదల పేన్నిది మనసున్న నాయకుడు ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కి కేటాయించాలని అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు.

## మదారు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

● మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కారేపల్లి, జనవరి 03 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ రామలింగాలపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త మదారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబానికి శనివారం పలువురు సిపిఐ, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ పార్టీలకు చెందిన నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన మాదారు అకాల మృతి చెందడం పార్టీకి తీవ్ర నష్టమన్నారు. మృతుడి మదారు చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముత్యాల సత్యనారాయణ, ఏపూరి లతా దేవి, కృష్ణ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండల ఎంపీఓగా పర్వీన్

**కారేపల్లి, జనవరి 03 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల ఎంపిఓ గా పర్వీన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. కారేపల్లి మండల ఎంపీవో గా పనిచేసిన చెరుకుమళ్ళ శ్రీనివాసరావు భద్రాచలంకు బదిలీ అయ్యారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పర్వీన్ కారేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. స్థానిక ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ నుండి ఆమె జాయినింగ్ ఆర్డర్ పొందారు. నూతన బాధితులు చేపట్టిన ఎంపీఓ పర్వీన్ ను పలువురు శుభాకాంక్షలు తెలిపారు..

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

**ఇల్లందు,ఫిబ్రవరి3(నినాదం న్యూస్):** ఫిబ్రవరి 15న నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సీఎం రేవంత్ రెడ్డి సెలవుదినంగా ప్రకటించాలని శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య రామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్రాంతి,రంజాన్,క్రిస్మస్లకు సెలవులు ప్రకటించినట్లే గిరిజనులు పూజించే సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో జయంతి ఉత్సవాలను నిర్వహించి నిధులు విడుదల చేసి బంజారా జాతిపై ఉన్న ఔన్నత్యాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను సెలవు దినంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. సెలవు ప్రకటించేవరకు ప్రభుత్వంతో ఫైట్ చేస్తామన్నారు.

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** త్వరలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన సన్నాహక సమావేశానికి విచ్చేసిన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో 129 సూరారం డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల భాస్కర్ తో పాటు పుప్పాల నాగరాజు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి లో జరుగుచున్న జాతీయస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, సిహెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిలు తెలిపారు. బాచుపల్లిలో కాసాని కృష్ణ ముదిరాజ్%ఉ% జే.ఎస్ గెహ్లాట్ కబడ్డీ అకాడెమీ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్ ,మాజీ ఎమ్మెల్సీ,రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కన్వీనర్ అమీచర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కాసాని వీరేశ్ ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జూనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ 2023-24 బాలురు, బాలికల కబడ్డీ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరైనారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలుపుతూ నగదు బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ రాష్ట్రాల మధ్య జరుగుతున్న కబడ్డీ పోటీలను వారు వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్,గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు,పారిశ్రామిక మరియు ఆయా రంగాల పెద్దలు,కబడ్డీ ఫెడరేషన్ సభ్యులు, క్రీడాకారులు,కాసాని కుటుంబ సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అర్హులైన వారికి గౌరవం దక్కిస్తుంది

● భారత రత్న ప్రకటన పట్ల హర్షం
● బిజెపి నాయకుడు తురక నారాయణ

**కారేపల్లి, ఫిబ్రవరి3 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, భారతదేశంలోని సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానికి భారతరత్న ఇవ్వడం పట్ల పార్టీ సీనియర్ నాయకుడు తురక నారాయణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ.. సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి పార్టీ పెట్టి సేవ చేసిన వ్యక్తి అద్వానీ అని అన్నారు. ఎల్ కె అద్వానీ 1980లో పెట్టిన బిజెపి దేశ అభివృద్ధి లక్ష్యంగా నేటికీ పనిచేస్తుందన్నారు. వ్యక్తిస్వామ్యానికి తావు లేకుండా ప్రజాస్వామ్యమే పరిరక్షణగా బిజెపి నేటికీ పరిపాలిస్తుందన్నారు. నాడు రథయాత్రతో దేశం మొత్తం తిరిగి ప్రజలకు సేవను అందించడంలో ముందున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అద్వానీకి భారతరత్న ప్రకటించడం దేశానికి గర్వకారణంగా ఉందన్నారు. బిజెపి ప్రభుత్వంలోని అర్హులైన వారందరికీ గౌరవం దక్కుతుందన్నారు.

## పంచాయతీ సర్పంచులకు సామూహిక సన్మానాలు

● పదవి లేకపోయినా పయనం ప్రజల వెంటే - సంద్ర

**పెనుబల్లి ఫిబ్రవరి 3( నినాదం న్యూస్):** మండలంలో గ్రామ పంచాయతి సర్పంచుల పదవీకాలం ముగియడంతో పెనుబల్లి మండల సర్పంచులకు సామూహిక సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్పంచులకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఐదు సంవత్సరాల పదవీకాలంలో ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ లు ప్రజా సేవలలో నిమగ్నమై ఎన్నో వ్యయ ప్రయాసలకు ఎదుర్కొని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారన్నారు. ఎమ్మెల్యేగా ఓటమిపాలైన ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచిపోయే అభివృద్ధి పనులు చేశానన్నారు. ప్రజలు ఇచ్చిన అంతిమ తీర్పును స్వాగతిస్తామన్నారు. ప్రజా క్షేత్రంలో గెలుపు ఓటములు సహజమేనని.... పదవి లేకపోయినా పయనం నీతోనే అంటూ... బిఆర్ఎస్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నాయకులకు కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపారు. 15 సంవత్సరాలుగా విలువలతో కూడిన రాజకీయాలు చేశానని ప్రజలు తనను ఆదరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలే కావస్తుందని ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వవలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పోరాడతామని ఎమ్మెల్యే సంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు మాట్లాడుతూ సర్పంచుల సేవలను కొని ఆడారు. బిఆర్ఎస్ పార్టీకి, సంద్ర వెంకట వీరయ్య కు అండగా ఉంటామని అన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్ సంద్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే సంద్ర చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ సంద్ర ఓటమి చెందడం తనను కలిసి వేసిందని భావోద్యావోద్వేగానికి గురయ్యారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, కోటగిరి సుధాకర్ బాబు, చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల వెంకట్రావు, కనగాల సురేష్ బాబు, పసుమర్తి వెంకటేశ్వరరావు, లగడపాటి శ్రీను, భుఖ్య ప్రసాద్, వంగా గిరిజాపతి, తాళ్లూరు శేఖర్రావు, వివిధ గ్రామాల సన్మాన గ్రహీత సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన లక్ష్య

**పెనుబల్లి ఫిబ్రవరి 3( నినాదం న్యూస్):** జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో వి యం బంజర లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థి ఈలప్రోలు ప్రేమ్చంద్, 9వ తరగతి విద్యార్థి బాదావత్ శాంతన్, ఎనిమిదవ తరగతి విద్యార్థి నాగ భార్గవ్ లు ఖమ్మం జిల్లా స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా థర్డ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను, లక్ష టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని, ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ని, అధ్యాపకులను పలువురు ప్రశంసించారు.

## రాజారాం పేట సొసైటీ డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్‌లోకి..

● తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో చేరిక

**పాలేరు, జనవరి 3(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం రాజారాంపేట సొసైటీకి చెందిన డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో శనివారం హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈవూరి శ్రీనివాస రెడ్డి, కనమర్లపూడి రాము, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర

● కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)** తుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునుటకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు

## బీమా చెక్కు అందించిన మాజీ ఎమ్మెల్యే

● బాధిత కుటుంబానికి మేమున్నామంటూ భరోసా

**కారేపల్లి, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని మేకల తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుగులోతు మల్సూర్ కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు. దీంతో భారాస బీమా విభాగం నుంచి మంజూరైన రూ.రెండు లక్షల చెక్కును మృతుడి భార్య గుగులోత్ లీల కు పార్టీ వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఖమ్మంలో శనివారం అందించారు. అనంతరం బాధిత కుటుంబానికి తోడుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, జిల్లా నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్, షేక్ గౌసుద్దీన్, బత్తుల శ్రీనివాసరావు, డొంకెన రవీందర్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**మహేశ్వరం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గొట్టె కాశయ్య కుటుంబ సభ్యులను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం కాశయ్య కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఉపసర్పంచ్ నరసింహ నాయకులు భాస్కర్ రెడ్డి కృష్ణారెడ్డి నరేందర్ జంగయ్య బిక్షపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, పట్టుదల విజయానికి తొలిమెట్టు

**మహేశ్వరం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కడ్తాల్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పదవి విరమణ పొందిన ప్రగతి పాఠశాల పూర్వపు విద్యార్థులు గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు గణేష్ మరియు శ్రీరాములును ప్రగతి పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ సువర్ణ గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో కడ్తాల్ గ్రామపంచాయతీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో విశేషమైన కృషి చేశారని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తే అద్భుతమైన విజయాలు సాధించడానికి ప్రస్తుత ఈ విద్యార్థులు సాక్ష్యమని తెలిపారు. పాఠశాల పూర్వపు విద్యార్థులు గ్రామానికి సేవలు అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రగతి కోసం విద్య - విద్య కోసమే ప్రగతి అనే నినాదంతో 1994 లో ప్రారంభించబడి ఎందరో విద్యావంతులను తీర్చిదిద్దిన పాఠశాల ప్రగతి అని తెలిపారు. ఉన్నతమైనటువంటి విద్యా బోధనలు చేసి, క్రమశిక్షణకు మారుపేరుగా తీర్చిదిద్దునందుకు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు సర్పంచ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ,ఉపాధ్యాయునుల బృందం,సిబ్బంది,విద్యార్థి విద్యార్థినలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బత్తుల
- మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం...
- హాజరైన మున్సిపల్ చైర్మన్ భార్గవ్, ప్రముఖ డాక్టర్లు...

**మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం వద్దగల మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోటరీ గ్లోబల్ విజార్డ్స్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సహకారంతో మీనా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కళాశాల చైర్మన్,ఎండి, మహమూద్ అలీ, డైరెక్టర్ షహాలా భూతల్, ప్రముఖ డాక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్ల తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పట్టణంలో మీనా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మేగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్లచే నిర్వహిస్తున్న వైద్య శిబిరం ను పట్టణవాసులు వినియోగించుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ మహమూద్ అలీ మాట్లాడుతూ ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ఈ.ఎన్.టి. స్క్రీనింగ్, గైనకాలజిస్ట్ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు 350 మందికి ప్రముఖ డాక్టర్లు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుమ్మయ బుతుల్, రోటరీ గ్లోబల్ విజార్డ్ ప్రెసిడెంట్ శ్రీ వర్ధన్ గంట రోటరీ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శివశంకర్, సురేన్, నంబూరి వెంకటరాజు, ఎం ఎన్ జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్, మీనా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాణి, మెగా మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ కరుణాకర్, వివిధ విభాగాతిపతులు అధ్యాపకులు, మున్సిపల్ కౌన్సిలర్ ఉదయభాస్కర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జాల రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కోమటిపల్లి పాఠశాలలో వైద్యశిబిరం

**కేసముద్రం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
ఇనుగుర్తి మండలం కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో ఆర్బీఎస్ డాక్టర్ శివరాం ఆద్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా 8,9,10 తరగతులు విద్యార్థులకు రక్తహీనత లోపాన్ని గుర్తించేందుకు 38 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు.కొందరికి అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో ఎంయస్ఎల్టీ ప్రవీణ్, ఆర్బీఎస్ సిబ్బంది సునీల్, ఏ ఎన్ ఎం లు విజయ, మల్లిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

- బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ మండలం యాదగార్ పల్లి క్లస్టర్ లోని యాదగార్ పల్లి కాల్వపల్లి, కాల్వపల్లి తండా గ్రామపంచాయతీలు సందర్శించి ప్రత్యేక అధికారిగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి రెడ్డి శనివారం సందర్శించి గ్రామాలలో పారిశుద్యం సక్రమంగా నిర్వహించాలని కోరారు. యాదగార్పల్లిలో మల్టీ పర్పజ్ వర్కర్స్ కు జీతాలు అందించిన అనంతరం మాట్లాడుతూ పారిశుద్ధ్యం మీద శ్రద్ధ వహించాలి.గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు. మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని ఆరోగ్యకర వాతావరణం ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాల్వపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించీ పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని కోరారు. అలాగే వైద్యారోగ్య శాఖ ఆద్వర్యంలో ఆశా వర్కర్లు పోలియో వాక్సిన్ చిన్నపిల్లలకు ఇచ్చేస్తున్న తీరును పరిశీలించారు. ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి రెడ్డి ని పంచాయతీ సిబ్బంది సన్మానించారు. గ్రామపంచాయతి కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని బీసీలకే కేటాయించాలి

- ధోబి రిజర్వేషన్ సంఘ్ అల్ ఇండియా కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు కేటాయించాలని బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ధోబీ రిజర్వేషన్ సంఘ్ ఆలిండియా కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు పార్లమెంట్ సెగ్మెంట్లో అత్యధికంగా బీసీలు ఉన్నారని అత్యధికంగా బీసీలు ఉన్నప్పటికీ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ప్రలోభ పెట్టి ఓటర్లగానే భావిస్తున్నారు తప్ప ఒక నాయకునిగా భావించడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ దఫా అన్ని రాజకీయ పార్టీలు బీసీల కేటాయించాలి. కేటాయించని సందర్భంలో అన్ని బీసీ సంఘాల తరఫున బీసీ నాయకున్ని ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టి. మా గళాన్ని వినిపించి బీసీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలనీల నాగన్న, రాంపూర్ భీమయ్య ,కేతూరి శివన్న, ఆర్ సత్యం,బాల్చందర్,సత్యం, కల్వకోలు యాదగిరి,ఏ యాదయ్య.

## నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యోగులు నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అభివృద్ధి దిశగా ప్రయాణం చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్లో %ుచీ+హ%'%o% యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీ బూరుగు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా నూతన సంవత్సర డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో %ుచీ+హ% జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, సెంట్రల్ యూనియన్ సభ్యులు, శ్రీ షఫీ, శ్రీ ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, కోశాధికారి శ్రీ అన్వర్ల బీర్ , వైస్ ప్రెసిడెంట్ సాగర్, గౌసుద్దీన్, శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, ఆఫీస్ సెక్రెటరీ భార్గవ్ పబ్లిసిటీ సెక్రెటరీ శ్రీమతి శ్రీదేవి ఈసీ మెంబర్ సుజాత మరియు శ్రీకాంత్, భూపాలపల్లి సిటీ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి విజయబాబు కాలేశ్వరం యూనిట్ సెక్రటరీ అరుణ్ కుమార్, ట్రెజరర్ రఘు, చిట్యాల యూనిట్ సెక్రటరీ ఎం రమణ కుమార్, కిరణ్ కుమార్, సతీష్, మహేందర్ రెడ్డి, శివకృష్ణ, అచ్యుత,చందర్, భాస్కర్ ఆచారి మహేందర్, జిల్లా బాధ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## భారత్ హైస్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

- విద్యార్థులు "ఉపాధ్యాయులు"గా పాఠ్యాంశాలు బోధించారు...

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ వద్దగల భారత్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) లో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవంనిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా తమ పాత్రను అత్యుత్తమగా వ్యవహరించి కరస్పాండెంట్ మొహమ్మద్ ఖాన్ డీన్ చాందిని మేడం ప్రశంసలు పొందారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు చేతిలో పుస్తకాలను పట్టుకొని తరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాల బోధించిన తీరు ఆకట్టుకుంది. ప్రతి విద్యార్థి విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా తమ బాధ్యతలను అద్భుతంగా వ్యవహరించారు.భారతదేశం ప్రధానిగా మదార్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అఫ్రిన్, నల్లగొండ జిల్లా కలెక్టర్ అఫీఫా, ప్రతి ఒక్కరు తమ పదవులో ఒదిగిపోయారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యత లేకుంటే కఠిన చర్యలు.. మునగాల రోడ్డు నాణ్యత లేదు

- అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించిన అధికారులు
- ఆర్అండ్బి క్వాలిటీ కంట్రోల్ సిఈ సతీష్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
రోడ్డు పనుల్లో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బి క్వాలిటీ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ సిఈ పి. సతీష్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని కోదాడ- జడ్చర్ల నేషనల్ హైవే ఆర్అండ్ బి రోడ్ల పనులను రామచంద్ర కూడా వద్ద పరిశీలించారు. బిట్స్ వన్, లోతు, దాంబర్ వాడకం పై శాంపిల్స్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే కింద చేపట్టిన ఆర్ ఎండ్ బి రోడ్లు నాణ్యత ప్రమాణంగా ఉండాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని చెప్పారు. ఇటీవల సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గంలో వెల్దండ- మునగాల రోడ్డు పరిశించగా నాణ్యత లేదని తేలిందని ఆ గుత్తేదారుతో మళ్లీ నాణ్యత తో రోడ్ వేయించామని చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలో నేషనల్ హైవే కింద 13 కోట్లు మున్సిపల్ నిధుల మంజూరు కాగా 9 కోట్లతో కిలోమీటర్నర ఆర్ అండ్ బి రోడ్లు నిర్మించామని తెలిపారు. వాటిలో నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు, డివైడర్ కి ఇరువైపులా 35 ఫీట్లు రోడ్ల నిర్మిస్తున్నామని ఆ తర్వాత ఫుట్పాత్ వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నల్గొండలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించామని భువనగిరిలో కలెక్టరేట్ నిర్మించామని తెలిపారు వీటి నిర్మాణంలో నాణ్యతలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ పుల్లా దాసు, ఈఈ శ్రీనివాస్ కుమార్, నేషనల్ హైవే ఈఈ యుగంధర్, డీఈ నరసింహారావు, నేషనల్ హైవే డిఈ బాలు నాయక్, జేఈ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచి అలవాట్లే క్యాన్సర్ నుండి కాపాడతాయి

**కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ కాన్సర్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మునిసిపల్ కమీషనర్ ఆఫీస్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిధిగా హాజరయ్యి ప్రసంగించారు. గ్రామ స్థాయిలో వ్యాధుల పట్ల, ముఖ్యంగా కాన్సర్ పట్ల అవగాహన కల్పించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని జడ్జి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ వర్కర్లు, ఏ. ఎన్. ఎం లు క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పనిచేయాలని జడ్జి సూచించారు. ఆరోగ్యకరమైన మంచి అలవాట్లు మరియు ఆరోగ్యం పట్ల అవగాహన అనేది కాన్సర్ బారి నుండి కాపాడుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ కే. జయరాం రెడ్డి అన్నారు. ప్రజలు రోజువారీ జీవితంలో ఎటువంటి వ్యసనాలకు, దురలవాట్లకు అలవాటు పడకుండా తమయొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జడ్జి అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా, మనిషి శరీరంలో ఏ భాగం లోనైనా కాన్సర్ వ్యాపించే అవకాశం ఉంటుందని, ప్రాథమిక దశలోనే దాన్ని గుర్తించి వైద్యం చేపించుకోవాలని జడ్జి సూచించారు. దవాఖానాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని జడ్జి సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో మరియు న్యాయ సహాయాన్ని అందించడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని జడ్జి హామీ ఇచ్చారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సి.హెచ్. మధుసూదన్ సభకు అధ్యక్షత వహించి నడిపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జీయాన్ డాక్టర్ శ్రీదేవి, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏదులాపురం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పగడాల ఆనందరావు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ శ్రీ మెరుగు రవీందర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీ రేగుల రాకేష్ న్యాయవాది సురేందర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీ వొనపాకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలి

- ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్

**కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)**
ప్రజా పరిపాలన తెలంగాణ ప్రభుత్వంలో జర్నలిస్టులందరికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్ చేశారు ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం పాత్రికేయులు ప్రజా సేవకులు ఎట్ల నో పాత్రికేయులు కూడా నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి సేవకులుగా వారధి లాగా కొనసాగుతున్నారు సమాజాన్ని ఎప్పటికప్పుడు జాగృతి చేస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే కాకుండా ప్రజల్లో ఎండగడుతున్నారు అలాంటి వారిపై గత ప్రభుత్వాలు జర్నలిస్టులను పావులాగా వాడుకొని వారికి తగిన గుర్తింపు లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల పాలనలో సీనియర్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టులందరికీ స్థలము ఇండ్లు మంజూరు తో పాటు తెలంగాణ ఆవిర్భావ రోజున వారికి తులం బంగారంతో పాటు తగిన పారిశోదకం ఇచ్చి వారిని సత్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు సమాజాన్ని జాగృతి పరుస్తూ చైతన్యవంతులు చేస్తూ రెక్క ఆడితే డొక్కాడని నిరుపేదలు పాత్రికేయులు సీనియర్ జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారని వారిని ప్రజా పాలన ప్రభుత్వం పై విధంగా సత్కరించాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లు మంజూరు చేసి వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వాలంటరీ లాగా వాడుకొని ఆంధ్రప్రదేశ్ లో వాలంటరీ లాగా వాడుకొని నెలనెలా గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఇలా జర్నలిస్టులను కొనసాగిస్తే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు ప్రజలను చైతన్యవంతులు చేసేలాగా పాత్రికేయులు పనిచేస్తూ మంచి పేరు వస్తుందని ఆయన కిరణ్ ధీమా వ్యక్తం చేశారు

## కేసముద్రం మండలంలో 2024 నోపా క్యాలండర్ ఆవిష్కరణ

- నూతన మండల అధ్యక్షులు లింగాల నేతాజీ

**కేసముద్రం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమంలో భాగంగా 2024 నొప క్యాలెండర్ మండల అధ్యక్షులు లింగాల నేతాజీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, నోపా కోశాధికారి జంపాల యాకయ్య, ఉపాధ్యక్షు జంపాల విక్రం ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయి బ్రాహ్మణ సోదరులు కేసముద్రం పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడిపల్లి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులు నాగవల్లి లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య,లింగాల సుధాకర్, మడిపల్లి నాగేష్, మరియు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 8 కాళ్లతో జన్మించిన మేక పిల్ల

**కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)**
మల్హార్ రావు, మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల గాదంపల్లి గ్రామంలో బియ్యని పోచమల్లు అనే రైతుకు చెందిన మేక 8 కాళ్లు గలిగిన మేక పిల్లకు జన్మనిచ్చింది. దీంతో ఆశ్చర్యానికి గురైన గ్రామస్తులు వింత మేక పిల్లను చూడడానికి భారీగా తరలివచ్చారు.

## చీకటి బతుకులలో వెలుగులు నింపుతున్న జయశంకర్ ఫౌండేషన్

- జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి

**కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కంటి సమస్యలతో బాధపడే వారిని కంటి ఆపరేషన్ల కొరకు సుమారు100 మందిని సొంత ఖర్చులతో ప్రత్యేక రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసి కరీంనగర్ లోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు ఇంకో 100 మందికి త్వరలోనే చేయిస్తానని తెలిపారు ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉంటుందని నాకు పేదలకు సేవ చేయడమే నా లక్ష్యం అని నేను చనిపోయే అంతవరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని అయన అన్నారు ఇంకా ఎవరైనా కంటి సమస్యలతో బాధపడేవారు ఉంటే మా ఫౌండేషన్ ని ఆశ్రయించామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ డివిజన్ ఇంచార్జ్ చెన్నూరు వెంకటయ్య యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, బల్ల సంతోష్,మహేష్, ఆఫ్రోజ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**చింతపల్లి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటును నమోదు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కోరారు. దేవరకొండ పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల కోసం నవంబర్ 2020 నాటికి ఉత్తీర్ణత పొందిన ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటు వినియోగించిన పట్టభద్రులు కూడా తమ ఓటును విధిగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. గతంలో తమ ఓటును నమోదు చేసుకోని వారితో పాటు, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు కూడా తమ ఓటును తిరిగి నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ నెల 6వ తేదీ లోగా పట్టభద్రులు విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట నియోజకవర్గ పార్టీ నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు ఉన్నారు.

## ట్రేడ్ లైసెన్స్, నీటి పన్నుపై సమీక్షించిన మేయర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
ట్రేడ్ లైసెన్స్ , నీటి పన్ను పై నగర మేయర్ దండు నీతు కిరణ్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ తో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. శనివారం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ అధికారులతో మాట్లాడుతూ మున్సిపాలిటీకి రావలసిన బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని, సుధీర్ఘకాలంగా పెండింగ్ లో ట్రేడ్ లైసెన్స్, యూసర్ చార్జెస్, నీటి పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలను తీర్చటానికి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కలిపించటానికి చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజలు నిర్ణిత గడువులోగా ట్రేడ్ లైసెన్స్, యూసర్ చార్జెస్, నీటి పనులను చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అస్సిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ సుధాకర్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మనోహర్, సెక్రెటర్రీ శ్రీపాద రామేశ్వరం, మేనేజర్ జనార్దన్ ఎం.హెచ్.ఓ సాజిద్ అలీ, టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పలు పథకాల క్రింద చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ వరంగల్ పరిధిలో శనివారం కుడా కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ లో పలు పథకాల క్రింద చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజుతో కలసి సమీక్షిస్తున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా, అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖేడే, రాధిక గుప్తా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే లక్ష్యంతో పనులను పరిశీలించడం జరిగినదని, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట్, సంగెం మండలం చింతలపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ను శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. యూనిట్ల వారిగా అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులు, పరిశ్రమల నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను పరిశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

# అన్ని గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
గ్రామపంచాయతీకినియమించబడిన ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. అనుసూయ (సీతక్క) గ్రామ పంచాయతీకి నియామకైన ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఫిబ్రవరి, 7 నుండి 15 వరకు వారం రోజుల పాటు ఆయా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారొత్సవాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎక్కడ. ఏమి సమస్యలు ఉన్నాయి, తాగు నీటి కి పైప్ లైన్ లు ఎక్కడ లేవు, ఎక్కడైనా లీకేజీ లు ఉన్నాయా నీరు రాకపోవడానికి గల కారణాలు ఎంటి అనేది గుర్తించి పనుకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గానికి 10 కోట్ల చొప్పున కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేసుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు తాగు నీటికి మిషన్ భగీరథ శాఖ వారు పర్యవేక్షించేదని, ఇక నుండి గ్రామ పంచాయతీ నుండి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో వెళుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించటం జరిగిందన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సల్తనియ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత్ రావు, జిల్లా నుండి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, ఎంపీడీవో లు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించండి..క్యాన్సర్ జయించండి

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స పొందితే క్యాన్సర్ ను జయించవచ్చని లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథి జిల్లా జడ్జి కే.సునీత కుంచాల, జిల్లా న్యాయ సేవ అధికారి (డి.యస్.ఎల్.ఎ ) పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల, పద్మావతిలు మాట్లాడుతూ ముందుగా మహిళా వైద్యులందరికీ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని, కాలానుగుణంగా క్రమం తప్పకుండా అన్ని రకాల పరిక్షలు చేయించుకోవాలని సూచించారు. అడగననే జిల్లా కోర్టు మహిళా ఉద్యోగులకు ,జిల్లా ఫారెస్ట్ మహిళా ఉద్యోగులకు ఇక్కడ స్క్రాన్నింగ్ పరీక్షల ఏర్పాటు చేసినందుకు డా. ప్రతిమ రాజ్ కి ప్రత్యెక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి వేగంగా వ్యాపిస్తున్న మహమ్మారి ఈ క్యాన్సర్ వ్యాధి అని, ప్రతి 6 మరణాలలో 1 క్యాన్సర్ మరణం ఉంటుందని, ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సగానికి పైగా క్యాన్సర్ మరణాలు ఉంటాయని మేధావుల అంచనా అని తెలియజేశారు. ఉదయంలేవడం, వ్యాయ మాలు చేసుకోవడం, దైనందిన పనులు ఎవరికీ వారే చేసుకోవడం వల్ల కూడా కొంత శారిరాక శ్రమ అవుతుంది అని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. సరస్వతి, డా. పూర్ణిమ , డా. అనుపమ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం ఆనందంగా ఉంది

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
మహిళలను గౌరవించడం ఆనందంగా ఉందని ప్రముఖ వైద్యులు అరుణ అన్నారు. శనివారం జాతీయ మహిళా ఫీజిషన్ వైద్యుల దినోత్సవం సందర్భంగా నగరం లోని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అరుణకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, సెక్రటరీ నవతే లావణ్య లు ప్రముఖ వైద్యురాలుని శాలువా కప్పి, మెమోంటో ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సాటి మహిళలను గుర్తించి మహిళా వైద్య దినోత్సవం సందర్భంగా సన్మానించడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. మహిళలను గౌరవించడం ఆనందంగా ఉందని అన్నారు.

# జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
జిల్లాలో సాగు త్రాగు నీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ అన్నారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ కలెక్టర్ వెంకట్రావు తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ యాసంగిలో మూడు లక్షల ఎకరాలలో వరి పంట సాగు ఉందని నీటి కొరకు రైతాంగం ఇబ్బంది పడకుంట పంట చేతికి వచ్చే వరకు సాగునీరు అందించాలని తెలిపారు . అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అన్ని శాఖలు పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సంస్థలు పాఠశాలలు, కళాశాలలకు, మరియు వసతి గృహాలకు విద్యుత్ కొరత లేకుంట నిరంతరాయంగా సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యంతో పాటు గర్భిణీలకు సాధారణ ప్రసవం జరిగేలా వైద్యాధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. వచ్చే వేసవి దృశ్య జిల్లా ప్రజలకు నీటి ఎద్దడి కలుగ కుంట చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ,జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, సీఈవో సురేష్ కిరణ్ కుమార్, జ్యోతి పద్మ, సతీష్ కుమార్, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఇతర శాఖల అధికారులు

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ

**కోదాడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. శనివారం అనంతగిరి గ్రామంలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ భూములను జిల్లా ఎడి సర్వేయర్ నాగేందర్ వారి సర్వే బృందం ప్రభుత్వ భూములను విచారణ చేసి వాటిపై హద్దులు నిర్ణయించారు. ఈ సర్వే రేపు ఎల్లుండి కూడా కొనసాగుతున్నట్లుగా ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములలో ఉన్నటువంటి గడ్డివాముల కానీ ఇతర కట్టడాలు తీసివేయవలసిందిగా సదరు వ్యక్తులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసినట్లుగా తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా పంచాయతీ కార్యాలయంలో లేదా తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సర్వేలో తాసిల్దార్ రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం సూర్యాపేట మండలం గాంధీనగర్ లోని పి జి ఎఫ్ పి జి ఎఫ్ కళాశాలలో విద్యార్థులకు ఎస్సై బాలు నాయక్ తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డు పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు స్పందించ వద్దని తెలిపారు .సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్ట్ పై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**కోదాడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అనంతగిరి మండలం గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాఠశాలలోని విద్యార్థులకు స్వ పరిపాలన దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవం లో ధరించిన పాత్రలు నిజ జీవితంలో సార్థకం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల అధికారుల పాత్రల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగజ్యోతి, అశోక్ రెడ్డి , ఉపేందర్ ,బాలాజీ, లక్ష్మీ నరసయ్య, విజయ్, జానకి రాములు, వెంకటరత్నం, రంగారావు, మెటికల నాగేశ్వరరావు, రజిని పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
బీసీల డిమాండ్ల సాధన కొరకు ఈ నెల 8న చేపట్టిన ఛలో ఢిల్లీ పోస్టర్ ను జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శనివారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా కూడా బీసీల కుల గణన లేకపోవడం శోచనీయం అన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను పెట్టి బీసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. బీసీలకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సత్యప్రకాశ్, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపె రవిందర్, బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, కోడూరి స్వామి, చంద్రమోహన్, సంజీవ్,విజయ్, బసవ కుమార్, మురళి, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలి

- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
సమ్మర్ యాక్షన్ ప్లాన్ను పకడ్బందీగా రూపొందించాలని, త్రాగునీరు కొరత రాకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి పై పటిష్టమైన ప్రణాళిక రూపొందించేందుకు హైదరాబాద్ నుండి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, ములుగు కలెక్టర్ కార్యాలయం నుండి పిఆర్ కమిషనర్ హనుమంతరావుతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం చేపట్టి పారిశుధ్యం, నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి బెల్ట్ షాప్ లు, గంజాయి, గుట్కా, వంటి దూరలవాట్లపై యువతకు సందేశం ఇస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులను పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ గ్రామాలలో నీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జాతరలలో భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు స్వయం సహాయక సంఘ మహిళలకు ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటించడం, నర్సరీల నిర్వహణ జరగాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణ తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి నీటి ట్యాంక్లను శుభ్ర పరచడం, డ్రైన్స్ పరిశుభ్ర పరచడం, బ్లీచింగ్ చల్లించడం చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, జడ్పి సిఈఓ రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి సురేష్, మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, మహిళ శిశు సంక్షేమ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు విజయవంతానికి అందరూ సహకరించాలి

- పట్టణంలో ప్రతి ఇంటికి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందాలి
- బ్రహ్మోత్సవాలకు 5 లక్షల విరాళం
- రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఏర్పాట్లు జరగాలి
- సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- ట్రాఫిక్, శాంతిభద్రతలు, శానిటేషన్, తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- దాతలు ఇచ్చిన ప్రతి రూపాయికి లెక్కలు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
వెంకటేశ్వ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా,అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకుఆదేశించారు.శనివారం ఉదయం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 14 నుండి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, నిర్వాహ కులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కరీంనగర్ మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా అత్యంత పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. జాతర కొరకు తాను 5 లక్షల విరాళం అందించానని, తనలాగే శ్రీవారి జాతర కొరకు భక్తులు సమర్పించే విరాళాలు, కానుకలకు సంబంధించిన పూర్తి వివరాలను బ్రహ్మోత్సవాలకు జరిగే ఖర్చు వివరాలను కచ్చితంగా, పకడ్బందీగా రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఇప్పుడు నిర్వహించనున్న కార్యక్రమాలు ప్రణాళికను రూపొందించాలని, దేవాదాయ శాఖ ద్వారా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రతి రికార్డులను నిర్వహించా ల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా సంబంధిత శాఖలు వారికి కేటాయించిన విధులను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, డిఎఫ్ఓ బాలామణి, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి,ఎలక్ట్రిసిటీ ఎస్. ఈ గంగాధర్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టౌన్ ఎసిపి నరేందర్, జిల్లా పశు వైద్య మరియు పర్సనల్ వర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ లో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేయాలని ఆయన జాతర నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి,ఎంపీపీ దొడ్డె మమతా ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్,జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ ,గాజుల భాస్కర్, బొద్దుల అరుణ రవీందర్ పిఎసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు సమ్మక్క సారలమ్మ జాతర శాశ్వత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపును వీడియో రికార్డు చేయించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
వికలాంగుల వైకల్యాన్ని వైద్యుల ద్వారా నిర్ధారించే ప్రామాణిక పత్రం సదరం జారీలో సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ తో పాటు పలు రాయితీల అమలు ప్రామాణికంగా నిలిచే సదరం సర్టిఫికెట్ల జారీ లో వికలాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. స్లాట్ బుకింగ్ కొరకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కన్న ఎక్కువ వసూలు చేసే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సదరం సర్టిఫికేట్లు అనర్హులకు అందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, సిసి కెమెరాల ద్వారా రికార్డు చేయించాలని పేర్కొన్నారు. వికాలంగులకు సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, అపార్ట్ మెంట్ లో వికలాంగుల కొరకు ర్యాంపులు, లిఫ్ట్ సౌకర్యం ఉండేలా చూడాలని, ఆ దిశగా ఏర్పాట్లు జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. వికలాంగులకు జారీ చేసే సర్టిఫికేట్లు, పథకాలలో ఏవైన సమస్యలు ఉన్న, అనర్హులను గుర్తించిన వాటి గురించి రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని సూచించారు. జిల్లాలో వికాలాంగులను గౌరవించుకుంటూ గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ శాఖల్లోని వివిధ హోదాల్లో పనిచేసే ఉద్యోగులందరినీ సత్కరించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వికలాంగుల కొరకు ప్రత్యేకంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వికలాంగుల పై జరిగే దాడులపై సరైన న్యాయం జరిగేలా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ సరస్వతి, జిల్లా వైద్యాధికారి కె. దళిత దేవి, ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి,డిఆర్డిఓ శ్రీలత, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, ఎల్ డి ఎం ఆంజనేయులు, పిడి మెప్మా రవీందర్, సి ఐ సరి లాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గావ్ చలో అభియాన్ విజయవంతం చేద్దాం

- ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపు మేరకు శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో గావ్ చలో అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు మాట్లాడుతూ పేదల సంక్షేమం, మహిళా సాధికారత, అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ, విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఊహకు కూడా అందని అసాధారణ అభివృద్ధి సాధించింది.అభివృద్ధి దార్శనికతను, కేంద్ర, రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా 2024 లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టి యావత్ దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి.అందుకు గౌరవ జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డా మార్గదర్శకత్వంలో "గావ్ చలా అభియాన్" చేపట్టాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,ఉప్పర రమేశ్,ఎండీ షఫీ ఖాన్, కంకణాల రవీందర్ రెడ్డి, అబ్బీడి తిరుపతి రెడ్డి,మడ్డి శ్రీనివాస్ ,మట్ట పవన్ రెడ్డి, నర్ర మధుకర్ రెడ్డి,జంగం సమ్మయ్య,చల్ల జగన్ రెడ్డి,ఒద్ది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షులుగా పొట్టాల మల్లేష్

**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఊకంటి మల్లాచారి ఆధ్వర్యంలో ఉద్యమకారుల పోరం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ ఉద్యమకారుల పోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి హాజరయ్యారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండలానికి చెందిన గోవిందపురం గ్రామానికి చెందిన పొట్టాల మల్లేష్ ని జమ్మికుంట మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ సీమ శ్రీనివాస్ కి ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి కి హుజురాబాద్ నియోజకవర్గం చైర్మన్ ఉకాంటీ మల్లాచారి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పింగిలి రాకేష్, రాజిరెడ్డి, మహేందర్, ప్రవీణ్, అప్జల్, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సీపీఐ కృషి..

- తెలంగాణా సాయుధ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర
- సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్
- జగిత్యాలలో సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

**జగిత్యాల, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కార్యాలయంలో శనివారం జగిత్యాల పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమన్నీ సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రమజీవులైన కార్మికులు, రైతు కూలీలు, చిన్న, సన్నకారు రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, బీసీ, ఎస్సీ ,ఎస్టీలు యువకులు, విద్యార్థులు, మహిళలు మేధావులు, బుద్ధి జీవులు వినియోగించుకోవాలన్నారు. ఈ దేశంలో బిజెపి హిందుత్వ పేరుతో హిందూ ధర్మాన్ని సర్వనాశనం చేసే కుట్రలను పసిగట్టిన సిపిఐ పార్టీ వ్యతిరేకంగా హిందూ ధర్మంలోని లౌకికత్వాన్ని కాపాడే విధంగా అన్ని లౌకిక పార్టీలతో కలుపుకొని ముందుకు వెళుతుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. హిందుత్వంకు హిందూ ధర్మానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలని సిపిఐ పార్టీ ప్రజలను పదేపదే కోరుతుందని వివరించారు. సీపీఐలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా అంతరాలు లేని మానవీయ సమాజాన్ని కోరుకోవడమే అవుతుందని చెబుతూ ఇలాంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోరుకంటి శ్రీనివాస్, శ్రీ గాద దేవదాసు, వెన్న మహేష్ ,పోలోజు గణేష్ ,అక్క పెల్లి గంగాధర్, మడుపు సురేందర్, కోరుకుంటే జలంధర్, నాగసముద్రపు శివకుమార్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యారులకు ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
అల్ఫోర్స్ విద్యారులకు సిల్వర్ జోన్ స్మార్ట్ కిడ్ జి.కె. ఒలంపియాడ్లో బంగారు పతకాలు విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా కీలకమని మరియు వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం ఎగురవేయడానికై ఎంతగానో దోహదపడుతుందని అగ్రగామిగా ఉండానిటానికై చేయాతనిస్తూందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు సిల్వర్ జోన్ వారు నిర్వహించిన జి.కె. ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలతోపాటు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనరల్ నాలెడ్జ్ అనేక విషయాలను ఉన్నాయని మరియు ఆ విషయాల పట్ల పట్టు సాధిస్తే ఘనవిజయాలను నమోదు చేయవచ్చని అభిప్రాయపడుతు ప్రతి ఒక్కరు జికెలో తెలుపబడిన నిబంధ్దనలను పాటించి ముందంజలో ఉండడమే కాకుండా ఘనవిజయాల వైపు పయనించాలని వారు ఆకాక్షించారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరిక్షలకు ఎంపికచేయడం జరుగుతుందని అభిప్రాయపడుతు ప్రతిఒక్కరు అన్ని విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జికె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన పెరటి మయాంక్ రెడ్డి, 3 వ తరగతి, పి. ఇందు హాసిత, కె.హావిష్ రెడ్డి, 4వ తరగతి, మహ్మద్ జైన్ సిద్దిక్, 5వ తరగతి, జయంత్.వి., 7వ తరగతి మరియు జి.జోయల్ డెవిస్ 4వ తరగతి అత్యుత్తమ పోటీ ప్రదర్శనతో బంగారు పతకాలు గెల్చుకున్నారని రాష్ట్ర స్థాయిలో ఘనవిజయాలను సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

- తక్షణమే మోటారు మరమ్మత్తులు చేయించాలి
- గర్భిణీ స్త్రీలను ఇతర భవనంలోకి తరలింపు
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ప్రసవానికి రాగా నీరు లేక ప్రసవాలు నిలిపివేసిన సంఘటన "ప్రజా జ్యోతి" న్యూస్ పేపర్ కరీంనగర్ జిల్లా ఎడిషన్ లో వచ్చిన కథనానికి స్పందించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆసుపత్రి సూపరిండెంట్ రాజేందర్ రెడ్డితో ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపరిండెంట్ తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల కరెంటు ఉండేలా చూసుకోవడంతో పాటు, నిరంతరం నీటి సరఫరా అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీల ప్రసవం సమయంలో డాక్టర్లు అందుబాటులో ఉంటూ తగిన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం జిల్లా మంత్రులు లతో పాటు, తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి తగిన సదుపాయాలు కలిపిస్తామని, రోగులకు సకాలంలో తగిన చికిత్స అందించాలని కోరారు.

## హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె కరపత్రాన్ని రైల్వే హమాలీల ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ వద్ద కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్ కి సమ్మె నోటీస్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందనిఈ సమ్మెలో రైల్వే హమాలీల పాత్ర కీలకమైందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే రక్షణ విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటు చేయాలని చూస్తుందని ఇది సరైనది కాదన్నారు.50 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలీ కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని రైల్వే ఉద్యోగులకు ఇస్తున్నట్లు హమాలీలకు జీతాల సౌకర్యం కల్పించాలని బుచ్చన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలీ సంఘం అధ్యక్షులు కాశెట్టి లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి గాండ్ల రమేష్ ఉపాధ్యక్షులు దాసరి ప్రభాకర్ ఏఐటియుసి నగర కార్యదర్శి జంగా శంకర్, కార్యవర్గ సభ్యులు కాసెట్టి శీను, తంగెళ్ల రాజు, గాండ్ల శ్రీను,పి పవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

- గతంలో రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం తో నిండు ప్రాణం బలి
- జిల్లా వైద్య అధికారి సంఘటనపై స్పందించాలి
- ప్రవేట్ ఆసుపత్రి లకు సహకరిస్తున్న వైద్యులు
- షేక్ షాబీర్ అలీ సామాజిక కార్యకర్త

**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రసవానికి వచ్చే గర్భిణీలకు అవస్థలు ఎదుర్కొంటున్నట్లు శుక్రవారం కొంతమంది గర్భిణీలు ఆవేదన వ్యక్తం చేసినట్లు న్యూస్ పేపర్ లో శనివారం కథనం రావడం చూసి మనస్సు చలించి పోయిందని సామాజిక కార్యకర్త షేక్ షాబీర్ అలీ అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వము హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలను మెరుగైన వైద్యాన్ని అందించడానికి వంద పడకల ఆసుపత్రిని నిర్మించి నిరుపేదలకు మధ్యతరగతి వారికి వైద్య సేవలు అందిస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నా వైద్యులు,ప్రభుత్వ అధికారులు గురువారం హుజురాబాద్ నకు చెందిన ఆసియా మరియు జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన మానస అను నిండు గర్భిణీలు వైద్యులు ప్రసవానికి రమ్మని సమయం ఇవ్వగా వచ్చిన గర్భిణీలకు ప్రసవనికి కావాల్సిన సబ్బునీరు కూడా ఇచ్చి తీరా ఆసుపత్రిలో నీరు లేవని 2రోజుల తరువాత రమ్మని పంపడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.. గత సంవత్సరము జూలై 6వ తేదిన సైదాపూర్ మండలం గోడిషాల గ్రామానికి చెందిన మిడిదొడ్డి బక్కయ్య అనే రోగి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసము వెళ్ళగా సంబంధిత వైద్యులు తనకు సకాలంలో వైద్యము అందించకపోగా కమిషన్లకు కక్కుర్తి పడి జమ్మికుంట లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి పంపించడం కారణంగా సదరు రోగి ఆసుపత్రిలో సరైన వైద్యం అందక ప్రాణాలను కోల్పోవడం జరిగిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా డిమాండ్ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే జిల్లా వైద్య ఉన్నత అధికారులు హడావుడిగా విచారణల పేరిట నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తూ సంబంధిత ఆసుపత్రి లేదా వైద్యులకే మేలు చేకూర్చేలా ఉన్నత అధికారులకు తప్పుడు నివేదికలను అందించడం మూలంగా సదరు వైద్యులు వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ రోగుల వైద్యం పట్ల నిర్లక్ష్యం కారణంగా రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కోల్పోయి ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించటంతో లక్షరాది రూపాయలు నిరుపేదలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈ సమస్య వెంటనే రాష్ట్ర ప్రభుత్వము జిల్లా వైద్య ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి శాఖపరమైన చర్యలు చేపట్టకపోయినట్లయితే పేద, మధ్య తరగతి ప్రజల ప్రాణాలు అనారోగ్యంతో గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెను వెంటనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇందుకోసం మెడికల్ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతిరోజు ఆయా ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తు బాధ్యులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### పెయిన్ కిల్లర్స్ వద్దు..

### ఒళ్లు నొప్పులకు ఈ ఆకు మంత్రంలా పనిచేస్తుంది..!

ప్రకృతిలో మన చుట్టూ చాలా మొక్కలు ఉన్నాయి. అవి ఒక్కోటి ఒక్కో వ్యాధి నివారణిగా పనిచేస్తాయి. అటువంటి మూలికలలో ఒకటి కొత్తిమీర కూడా ఒకటి. ఇది సాధారణంగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది.కొత్తిమీర అనేక తీవ్రమైన వ్యాధులకు విరుగుడుగా పనిచేస్తుంది. అంతేకాదు.. తీవ్రమైన ఒళ్లు నొప్పులకు కూడా గొప్ప ఉపశమనంగా పనిచేస్తుంది. ఒళ్లు నొప్పులు బాధిస్తున్నప్పుడు సాధారణంగా చాలా మంది పెయిన్ కిల్లర్స్ వాడుతూ తాత్కాలిక ఉపశమనం పొందుతారు. కానీ, ఇలా ఒళ్ళు నొప్పులు బాధించిన ప్రతీసారి ఎక్కువ మోతాదులో పెయిన్ కిల్లర్స్ తీసుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. వాటివల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని చెబుతున్నారు.. అవి ఇతర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. అందుకే ఒళ్లు నొప్పుల నుండి శాశ్వత ఉపశమనం కోసం ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ లేని ఇంటి చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎలాంటి నొప్పులకైనా హోం రెమెడీస్ చాలా అద్భుతంగా పని చేస్తాయి. అందులో కొత్తిమీర కూడా ఒకటి. కొత్తిమీర వాడకంతో కూడా ఒళ్లు నొప్పులను దూరం చేసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.కొత్తిమీరతో ఆయుర్వేదంలో వివిధ ఉపయోగాలున్నాయి. దీని ఆకులను పేస్టులా చేసి వాపు లేదా గాయంపై రాస్తే గాయం త్వరగా మానుతుంది. దీని ఆకులు, వేర్ల కషాయం అన్ని కాలేయ వ్యాధులను నయం చేస్తుంది. దీని మూలం కడుపులో రాళ్లను నయం చేయడానికి ఉపయోగిస్తారు. కొత్తిమీర ఎండిన ఆకుల పొడిని ఉసిరి పొడితో కలిపి తీసుకున్నట్టయితే.. శరీరం నుండి రక్తహీనతను తొలగిస్తుంది. ఇది దీర్ఘకాలిక నొప్పి లేదా స్వల్పకాలిక జ్వరాన్ని కూడా నయం చేస్తుంది. కొత్తిమీర అనేక వ్యాధులలో నొప్పి నివారిణిగా ఉపయోగపడుతుంది. కొత్తిమీరతో మంట, గాయం, మూత్ర విసర్జన, ఆకలి లేకపోవడం, జీర్ణక్రియ, జ్వరం, రక్తహీనత వంటి అనేక ఆయుర్వేద ఉపయోగాలు ఉన్నాయి.కానీ ఆయుర్వేద వైద్యులను సంప్రదించిన తర్వాతే, ఈ మందును వాడాలని పదే పదే చెబుతున్నారు. రోగి వయస్సు, వ్యాధిని బట్టి దీనిని వాడాలి. సరైన మోతాదును నిర్ణయించాలి. కాబట్టి ఈ ఔషధం ప్రయోజనం పొందడానికి, ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే దీనిని ఉపయోగించాలి.

## శీతాకాలంలో టీ కాఫీ వల్ల కలిగే ప్రయోజనాలు

సాధారణంగా శీతలకాలంలో వేడి పానీయాలు తాగేందుకు చాలా మంది సుముఖత చూపిస్తారు. అందులో ముఖ్యంగా టీ లేదా కాఫీ అంటే పిచ్చెక్కి పోతారు. రోజులో కనీసం నాలుగైదు సార్లైనా తాగేందుకు ఇష్టపడతారు.మరి కొన్ని ప్రాంతాల్లో అయితే అక్కడి ప్రకృతిని, ఆహ్లాదాన్ని అనుభూతి చెందేందుకు టీ తాగుతూ సేదతీరుతారు. అలాంటి ప్రదేశాలు మన భారతదేశంలో చాలానే ఉన్నాయి. హిమాలయాల మొదలు ఊటీ, అరకు వరకూ ఇవన్నీ చల్లగా ఉంటే ప్రదేశాలే. అక్కడి వాతావరణానికి ఎలాంటి వారైనా వేడి పానీయాలు తీసుకోకుండా ఉండలేరు. అయితే ఈ టీ/కాఫీల వల్ల కలిగే ప్రయోజ నాలేంటో ఇప్పుడు చూద్దాం.

టీ / కాఫీల వల్ల కలిగే ప్రయోజనాలు..

టీ లో కెఫీన్ అనే పదార్థం ఉంటుంది. దీనిని సేవించడం వల్ల మైండ్ రిలాక్స్ అయి మెదడులోని నరాలు ఉత్తేజానికి గురవుతాయి. ఉదయం లేచిన వెంటనే ఒక కప్పు కాఫీ లేదా టీ కడుపులో పడితే చాలు ఆ రోజంతా ఎంతో యాక్టివ్ గా పనిచేస్తారు.శీతాకాలం లేదా వర్షాభావ పరిస్థితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అధికంగా ఉష్ణ పానీయాలు స్వీకరిస్తూ ఉంటారు.తద్వారా జలుబు, దగ్గు, గొంతు ఇన్ఫెక్షన్లు ధరిచేరవని చెబుతున్నారు నిపుణులు. ఆయుర్వేద మూలికలు టీ పొడిలో ఉండటం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడుతుంది.ఫ్రీ మోషన్ జరగడమే కాకుండా, కడుపులోని వికారం సమస్యకు చెక్ పెట్టవచ్చు.అల్లం టీ తీసుకుంటే అది విశ్రాంతిని, ప్రశాంతతను కలిగిస్తుంది.చలికాలంలో వేడి టీ తీసుకోవడం వల్ల శరీరం త్వరగా చల్లబడదు. పైగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

### నిద్రపోతున్నప్పుడు మీ గొంతు కూడా ఎండిపోతుందా? ఈ వ్యాధి కావచ్చు

మీరు ఉదయాన్నే నిద్ర లేవగానే మీ గొంతు ఎండిపోవడాన్ని మీరు తరచుగా గమనించి ఉంటారు. నిద్రపోతున్నప్పుడు కొన్నిసార్లు నోరు లేదా గొంతు పొడిబారడం చాలా సాధారణం.ఎందుకంటే నిద్రలో నోటిలో లాలాజలం ఉత్పత్తి తగ్గుతుంది. కానీ ఇది నిరంతరంగా, ప్రతిరోజూ చాలా తీవ్రంగా ఉంటున్నట్లయితే దానిపై శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది కొన్ని వ్యాధికి సంకేతం కూడా కావచ్చు.

**నిద్రిస్తున్నప్పుడు నోరు పొడిబారడానికి కారణాలు...**

నిద్రపోతున్నప్పుడు నోరు విపరీతంగా పొడిబారడానికి అనేక కారణాలు ఉండవచ్చు

- దీనికి ఒక కారణం నోటి శ్వాస వ్యాధి కావచ్చు.
- శరీరంలో నీటి కొరత సమస్య
- కొన్ని రకాల మందులు తీసుకోవడం వల్ల నోరు మళ్లీ మళ్లీ పొడిబారుతుంది.
- వివిధ రకాల ఆహారాలు తిన్నా కూడా నోరు పొడిబారుతుంది.
- కొన్ని వైద్య పరిస్థితులు కూడా దీనికి కారణం
- నిపుణులు ఏమంటారు
- నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిద్రపోతున్నప్పుడు అప్పుడప్పుడు నోరు పొడిబారడం సాధారణం. కానీ తరచుగా సంభవించడం అనేది ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌కు సంకేతం. దీనిలో శరీరం రోగనిరోధక వ్యవస్థ శరీరానికి వ్యతిరేకంగా పనిచేస్తుంది. దీనివల్ల కళ్ళు, నోరు, చుట్టుపక్కల అవయవాలు పొడిబారతాయి.ఇతర కారణాల గురించి మాట్లాడినట్లయితే ఆల్కహాల్, పొగాకు వంటి ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల గొంతు, నోరు పొడిబారుతుంది. కొన్నిసార్లు వివిధ రకాల మౌత్ వాష్‌లు కూడా ఈ సమస్యను కలిగిస్తాయి.
- నిద్రపోతున్నప్పుడు నోరు పొడిబారడం లక్షణాలు
- నోటిలో జిగట లేదా పొడిగా అనిపించడం నోటిలో జిగట లేదా పొడిగా అనిపించడం

### మిమ్మల్ని తరచూ తలనొప్పి వేదిస్తోందా.?

## ఈ విటమిన్ లోపమే కారణం..!

తలనొప్పి అనేది నేడు చాలా మందిని ప్రభావితం చేసే ఒక వ్యాధిగా మారింది. పిల్లలు, యువకులు, వృద్ధుల వరకు తలనొప్పి తీవ్రంగా వేధిస్తోంది. కొందరికి తరచూగా వస్తే..మరికొందరిలో అప్పుడప్పుడు తలనొప్పి ఎటాక్ చేస్తుంది. అయితే, తలనొప్పిని నయం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు, ముందుగా మనమందరం దాని కారణం గురించి తెలుసుకోవటం ముఖ్యం. ఎందుకంటే.. శరీరంలోని కొన్ని పోషకాలు, విటమిన్ల లోపం తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి అని మీకు తెలుసా? శరీరానికి కావల్సిన పోషకాలు అందేలా చూసుకోవడం ద్వారా తలనొప్పిని కొంత వరకు నివారించవచ్చు. తలనొప్పికి కారణమైన విటమిన్లు, నివారణ మార్గాలేంటో ఇక్కడ తెలుసుకుందాంవిటమిన్ డి లోపం: విటమిన్ డి శరీరానికి చాలా అవసరం. విటమిన్ డి స్థాయిలు తగ్గినపుడు అది తలనొప్పికి కారణమవుతుంది. ఈ విటమిన్ లోపం వల్ల మైగ్రేన్ తలనొప్పి వస్తుంది. సూర్యరశ్మి విటమిన్ డి ఉత్తమ మూలం. మీ చర్మం సూర్యరశ్మికి గురైనప్పుడు మీ శరీరంలోని కొలెస్ట్రాల్ విటమిన్ డిగా మారుతుంది. సూర్యుని ప్రోటాన్లు చర్మ కణాలలోని కొలెస్ట్రాల్ నుండి ప్రతిబింబిస్తాయి. ఇవి విటమిన్ డి సంశ్లేషణకు అవసరమైన శక్తిని అందిస్తాయి. విటమిన్ డి తలనొప్పిని నివారించడానికి, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. పగటిపూట కాసేపు ఎండలో ఉండడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ప్రకారం, 19-70 ఏళ్ల వయస్సు వారికి 600 విటమిన్ డి అవసరం. 71 ఏళ్లు పైబడిన వ్యక్తికి 800 %×ఖ% విటమిన్ డి అవసరం. సూర్యకాంతి కాకుండా, మీరు చేపలు, పాల ఉత్పత్తులు, నారింజ, బీన్స్, విటమిన్ డి సప్లిమెంట్లను తినవచ్చు. మెగ్నీషియం లోపం: శరీరంలో మెగ్నీషియం తక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. ఇది శరీరంలోని నరాలు, కండరాల పనితీరును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటు స్థాయిలను నిర్వహిస్తుంది. మెగ్నీషియం లోపం లక్షణాలు అలసట, తలనొప్పి, ఆకలి లేకపోవడం, వికారం, కండరాల తిమ్మిరి, జలదరింపుతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. మీ శరీరంలో మెగ్నీషియం స్థాయిలను నిర్వహించడానికి మీ డాక్టర్ సలహా మేరకు మెగ్నీషియం సప్లిమెంట్లను తీసుకోవడం మంచిది. ఆకుకూరలు, పాలకూర, పాలు, పెరుగు శరీరంలోని మెగ్నీషియం స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి. వీటిని వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోండి.డీహైడ్రేషన్: అదనంగా డీహైడ్రేషన్ తలనొప్పికి కారణమవుతుంది. నీరు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ బయటకు వెళ్లిపోతాయి. కాబట్టి ఎక్కువ నీరు తాగాలి. డీహైడ్రేషన్ మీ ఏకాగ్రతను ప్రభావితం చేస్తుంది. అసౌకర్యాన్ని పెంచుతుంది. మీ తలనొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. మీకు అప్పుడప్పుడు తలనొప్పి వస్తుంటే, ముందుజాగ్రత్తగా మీ శరీరం ఎల్లప్పుడూ హైడ్రేషన్‌లో ఉండేలా చూసుకోండి. రోజుకు కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. హైడ్రేటెడ్ ఫుడ్స్ రెగ్యులర్ గా తినండి.

### పెళ్లయ్యాక భారీగా ఖర్చులు.. అమ్మాయిలు, అబ్బాయిలు

## ఇప్పుడే బడ్జెట్ పద్మనాభం ఫార్ములా ఫాలో అవ్వండి

ఒంటరిగా ఉన్నప్పుడు మన ఖర్చులను ఎలా పడితే అలా నిర్వహిస్తాం.. ఎంత ఖర్చునైనా భరిస్తాం.. కానీ పెళ్లి తర్వాత బడ్జెట్ ఒక్కసారిగా పెరిగి పోతుంది. విపరీతమైన బడ్జెట్ వల్ల భార్యాభర్తల మధ్య గొడవలు మొదలవుతాయి. అటువంటి పరిస్థితిలో, భార్యాభర్తల మధ్య సంబంధంలో చీలికలు కూడా ఏర్పడవచ్చు. పెళ్లయ్యాక భార్యాభర్తలిద్దరికీ బాధ్యతలు పెరుగుతాయి. ఇద్దరికీ ఇంటి నిర్వహణ బాధ్యత పెరుగుతుంది. ఇంకా పిల్లల ఖర్చులు కూడా ఎక్కువ అవుతాయి.అయితే, ఇంటిని నడిపించే విషయానికి వస్తే, భాగస్వాములు కలిసి తమ ఇంటి బడ్జెట్‌ను నిర్ణయించుకోవాలి. బడ్జెట్ ఎక్కువ కాకుండా ఉండాలంటే ప్రణాళిక ప్రకారం.. ఖర్చు చేయాలి. అయితే, పెళ్లి తర్వాత మీ బడ్జెట్ పరిధి దాటి ఎక్కువ అవుతుంటే.. దానిని నిర్వహించడానికి కొన్ని చిట్కాలు అవలభించాలి.. వీటి ద్వారా భారీగా పెరుగుతున్న బడ్జెట్ ను నియంత్రించుకోవచ్చు..

**అత్యవసర నిధి**

బడ్జెట్ నిర్వహణతో పాటు, అత్యవసర నిధులను సృష్టించడం కూడా ముఖ్యం. ఉదాహరణకు.. కష్ట సమయాల్లో మీ వద్ద డబ్బు లేదని అనుకుందాం.. అప్పుడు మీరు దీని కోసం అత్యవసర డబ్బును ఉపయోగించవచ్చు. మీరు అత్యవసర నిధిని మీ బ్యాంక్ ఖాతాలో లేదా మ్యూచువల్ ఫండ్, లిక్విడ్ స్కీమ్‌లో ఉంచుకోవచ్చు.. తద్వారా అత్యవసర సమయాల్లో దీనిని ఉపయోగించుకోవచ్చు..

**కొన్ని విషయాల్లో అవసరాలను తగ్గించుకోండి..**

భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తే, ఖర్చుల నిర్వహణకు కొన్ని వస్తువులను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు, ఎటువంటి కారణం లేకుండా చేసే ప్రతి నెలా షాపింగ్ ను వాయిదా వేయవచ్చు. అలాగే.. డిన్నర్, పార్టీలు, వీకెండ్ ఎంజాయ్మెంట్ ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు మీ బడ్జెట్‌ను సులభంగా నిర్వహించుకోవచ్చు..

**జాబితా సిద్ధం చేసుకోవడం..**

ఇంటి నుంచి పదే పదే కిరాణా సామాను ఆర్డర్ చేసే బదులు, ఒక లిస్ట్ ప్రిపేర్ చేసుకుని ఒక్కసారే ఆర్డర్ చేసుకోవడం మంచిది. దీనితో మీరు కొన్ని వస్తువులను చౌకగా కొనుగోలు చేయవచ్చు. నెల ప్రారంభం కావడానికి ముందే మీరు జాబితాను సిద్ధం చేసుకుని ఓ ప్రణాళికతో ఖర్చు చేస్తే.. పెరిగిపోతున్న వ్యయాలను నియంత్రించుకోవచ్చు.. 80-20 సూత్రంబడ్జెట్‌ను నిర్వహించడానికి సులభమైన మార్గం ఏమిటంటే, ఖర్చు ఆదాయంలో 80 శాతం ఉండాలి. కనీసం 20 శాతం పొదుపు చేయాలి లేదా పెట్టుబడి పెట్టాలి. అలాగే, అనవసర ఖర్చులను, అసరం లేని వస్తువుల కొనుగోలును నివారించండి. తరచూ మాల్ లేదా షాప్‌లను సందర్శిస్తూ.. ఇష్టపడిన వాటిని వెంటనే కొనుగోలు చేయాలని అనుకోకండి.. ఇలా చేయడం ద్వారా అనవసర ఖర్చులు పెరుగుతాయి.

### ఈ బిజినెస్‌తో ఏడాదంతా ఆదాయమే

## ఇంట్లోనే మొదలు పెట్టొచ్చు

ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయలేదు అని అంటుంటారు. ఉల్లి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అలాంటివి. అయితే అదే ఉల్లి మీ కెరీర్‌కు కూడా మేలు చేస్తుందని మీకు తెలుసా.?సరిగ్గా ఆలోచించాలే కానీ ఉల్లితో భారీగా లాభాలు పొందొచ్చు. ఇంతకీ ఉల్లి ద్వారా ఎలా ఆదాయం పొందొచ్చు.? ఈ బిజినెస్‌కు కావాల్సిన వస్తువులు ఏంటి.? ఇప్పుడు తెలుసుకుందాం.. మార్కెట్‌లో ఉల్లికి ఉండే డిమాండ్‌ను క్యాష్ చేసుకుంటే మంచి వ్యాపారాస్త్రంగా మార్చుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో మార్కెట్లో ఉల్లికి భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. అలాంటి సమయాల్లో ఉల్లి పొడిని ఉపయోగిస్తుంటారు. మార్కెట్‌లో ఉల్లి పొడికి సైతం భారీగా డిమాండ్ ఉంటుంది. అందుకే ఉల్లి పౌడర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ప్రతీ ఏటా దేశవ్యాప్తంగా సుమారు 20 నుంచి 25 శాతం వరకు ఉల్లి కుళ్లిపోయి, నిరూపయోగంగా మారుతుంది. అయితే ఉల్లిని సరిగ్గా ఉపయోగించుకొని పౌడర్ తయారు చేయడం ద్వారా లాభాలు ఆర్జించవచ్చు.ఉల్లి పౌడర్‌ను అన్ని రకాల వంటకాల్లో ఉపయోగించుకోవచ్చు. గ్రామాల్లో దీని గురించి పెద్దగా అవగాహన లేకపోయినా, పట్టణాల్లో ఉండే వారికి తెలిసే ఉంటుంది. సూపర్ మార్కెట్స్‌లో ఉల్లి పౌడర్ ప్యాకెట్స్ రూపంలో లభిస్తుంది. వంటకాల్లో ఉల్లిగడ్డకు బదులుగా ఉల్లి పౌడర్‌ను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా హోటల్స్‌లో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇక ఉల్లి పౌడర్ తయారీని ప్రారంభించే ముందే.. పలు హోటల్స్‌తో పాటు, సూపర్ మార్కెట్స్‌తో ఒప్పందం చేసుకోవాలి. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి 600 చదరపు అడుగుల స్థలం అవసరం ఉంటుంది. లేదంటే ఇంట్లో స్థలం పెద్దగా ఉన్న ఎంచక్కా ప్రారంభించవచ్చు. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి డీహైడ్రేటర్ మిషన్, గ్రైండర్ అవసరం ఉంటుంది. ఈ మిషన్స్‌కు సుమారు రూ. 6 లక్షల వరకు ఖర్చవుతుంది. ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ఔత్సాహికులు ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ద్వారా మీరు ఆర్థిక సహాయం పొందవచ్చు.

### హోమ్ లోన్లపై ఆ ఐదు బ్యాంకుల్లో

## అతి తక్కువ వడ్డీ రేట్లు.. కానీ అది మాత్రం మస్ట్..!

ఐసీఐసీఐ బ్యాకుంలో రూ.35 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య హోమ్‌లోన్ తీసుకున్నప్పుడు ఉద్యోగులకు కేవలం 9.5 నుంచి 9.8 శాతం మధ్య అందిస్తుంది. అలాగే స్వయం ఉపాధి పొందిన రుణగ్రహీతలకు 9.65 శాతం నుండి 9.95 శాతం మధ్య మారుతూ ఉంటుంది.అయితే రుణం మొత్తం రూ.75 లక్షల కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, వడ్డీ రేటు స్వల్పంగా పెరుగుతుంది. ఇది వేతనాలు పొందే వ్యక్తులకు 9.6 శాతం నుంచి 9.9 శాతం, స్వయం ఉపాధి పొందుతున్న వారికి 9.75 శాతం నుండి 10.05 శాతం మధ్య మారుతూ ఉంటుంది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణగ్రహీతకు సంబంధించిన క్రెడిట్ స్కోర్ ఆధారంగా వడ్డీ రేటును వసూలు చేస్తుంది. అధిక స్కోర్‌తో రుణగ్రహీతలకు రాష్ట్ర రుణదాత 9.15 శాతం నుండి 9.55 శాతం వరకు రుణాలను అందిస్తుంది. క్రెడిట్ స్కోర్ 700-749 మధ్య ఎక్కడైనా పడిపోయినప్పుడు వడ్డీ రేటు 9.35 నుండి 9.75 శాతానికి పెరుగుతుంది. క్రెడిట్ స్కోర్ 650 నుంచి 699 మధ్య ఉన్నప్పుడు ఇది వడ్డీ రేటు శ్రేణి 9.45 నుండి 9.85 శాతానికి పెరుగుతుంది. క్రెడిట్ స్కోరు దీని కంటే తక్కువగా ఉన్నప్పుడు వడ్డీ రేటు 9.65 నుంచి 10.05 శాతం మధ్య మారుతూ ఉంటుంది.బ్యాంక్ ఆఫ్ బరోడా రుణగ్రహీతలందరికీ స్థిర పరిధిని కలిగి ఉంది. క్రెడిట్ స్కోర్‌తో సంబంధం లేకుండా హోమ్ లోన్లపై వడ్డీ రేట్లు 8.4 శాతం నుండి 10.6 శాతం మధ్య ఉంటాయి.పంజాబ్ నేషనల్ బ్యాంక్ 800 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నప్పుడు రూ.30 లక్షల కంటే ఎక్కువ ఉన్న అన్ని రుణాలకు 8.40 శాతం వడ్డీ రేటును వసూలు చేస్తారు. క్రెడిట్ స్కోరు 750కి పడిపోయినప్పుడు రుణ మొత్తంతో సంబంధం లేకుండా వడ్డీ రేటు 9.45 శాతంగా ఉంటుంది. 700-749 క్రెడిట్ స్కోర్ ఉన్న రుణగ్రహీతలకు వడ్డీ రేటు 9.90కి పెరుగుతుంది. అయితే దీని కంటే తక్కువ క్రెడిట్ స్కోర్‌లకు వడ్డీ రేటు 11 శాతంగా ఉంటుంది.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వడ్డీ రేటును 8.9 శాతం నుండి 9.6 శాతం మధ్య ఉంటుంది. ఇది ప్రామాణిక గృహ రుణ వడ్డీ రేటు అయితే ప్రత్యేక రేటు 8.55 శాతం నుండి 9.10 శాతం మధ్య ఉంటుంది.

### ఓలా నుంచి మరో కొత్త స్కూటర్..

## ఏకంగా 198కి.మీ. రేంజ్.. 8 ఏళ్ల వారంటీ

భారతీయ విద్యుత్ శ్రేణి వాహన మార్కెట్లో ఓలా ఎలక్ట్రిక్ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ద్విచక్రవాహన విభాగంలో సత్తా చాటుతోంది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణిలో గత కొన్నేళ్లుగా అత్యధిక విక్రయాలు చేసిన సంస్థగా రికార్డులు నమోదు చేసింది.అత్యాధునిక ఫీచర్లు, డిఫరెంట్ లుక్‌తో ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్‌కు జోష్ ఇచ్చింది ఓలా. అయితే ఇటీవల కాలంలో ఏథర్, బజాజ్ వంటి సంస్థల నుంచి పోటీ పెరుగుతుండటంతో ఓలా తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు కొత్త వేరియంట్లను లాంచ్ చేస్తోంది. ఇటీవల అతి తక్కువ ధరలో లభ్యమయ్యే ఓలా స్కూటర్ ను లాంచ్ చేసిన సంస్థ ఇప్పుడు మరో వేరియంట్‌తో ముందుకొచ్చింది. ఓలా ఎస్1ఎక్స్ 4కేడబ్ల్యూహెచ్ పేరిట కొత్త స్కూటర్‌ను లాంచ్ చేసింది. ఇది సింగిల్ చార్జ్ పై 190కిలోమీటర్ల పరిధిని ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. ఓలా ఎస్1ఎక్స్ లైనప్‌లోనే అత్యధిక సామర్థ్య కలిగిన బ్యాటరీ 4కేడబ్ల్యూహెచ్ కావడం విశేషం. దీని ప్రారంభ ధరను రూ. 1.99లక్షలుగా ఓలా ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

పాత వేరియంట్ మాదిరిగానే..

కొత్త లాంచ్ చేసిన ఓలా ఎస్1ఎక్స్ 4కేడబ్ల్యూహెచ్ స్కూటర్ ఇప్పటికే ఉన్న ఎస్1ఎక్స్ 3కేడబ్ల్యూహెచ్ మాదిరిగానే ఉంటుంది. పూర్తి మెకానిజం అంతా దానిలాగేనే ఉంటుంది. మారేదల్లా బ్యాటరీ శక్తితోపాటు రేంజ్ మాత్రమే. ఈ స్కూటర్ 3కేడబ్ల్యూహెచ్ వేరియంట్ మాదిరిగానే 3.3 సెకండ్లలోనే సున్నా నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఇది గరిష్టంగా 90 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలుగుతుంది. దీనిలో 6కేడబ్ల్యూ సామర్థ్యంతో ఉండే మోటార్ 8బీహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఈ స్కూటర్లో ఎకో, నార్మల్, స్పోర్ట్స్ వంటి మూడు రైడింగ్ మోడ్లు ఉంటాయి.

**ధర, లభ్యత..**

ఓలా ఎస్1ఎక్స్ 4కేడబ్ల్యూహెచ్ ఎలక్ట్రిక్ స్కూటర్ డెలివరీలు ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతాయని కంపెనీ ప్రకటించింది. దీనికి సంబంధించిన ప్రీ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. దీని ధర రూ. 1.99లక్షలుగా ఉంది. అదే సమయంలో ఎస్1ఎక్స్ 2కేడబ్ల్యూహెచ్ ధర రూ. 79,999కాగా.. ఓలా ఎస్1 ఎక్స్ 3కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ. 89,999గా ఉంది.

**ఎనిమిదేళ్ల వారంటీ..**

సంస్థ నిర్దిష్టమైన టార్గెట్ పెట్టుకొని అడుగులు వేస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అండ్ ఎండీ భవిష్ అగర్వాల్ చెప్పారు. తమ ఉత్పత్తులు, చార్జింగ్ నెట్ వర్క్, బ్యాటరీ వారంటీలపై అన్ని అడ్డంకులు అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇదే క్రమంలో తమ ఉత్పత్తులు ఎస్1 ఎయిర్, ఎస్1 ప్రో బ్యాటరీ ప్యాక్‌పై 8 సంవత్సరాలు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి

### -టియుడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తొర్రి కొండ శ్రీనివాస్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంకోసం నిరంత రం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైనటియు డబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తొర్రికొండ శ్రీనివాస్ తెలియజే శారు.ఈ మేరకు వారు మా ట్లాడుతూ జర్నలిస్టుల సమస్య కొరకు నిరంత రం పోరాటం చేస్తామని,తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నం దుకు మరింత బాధ్యత పెరిగిందని, అర్హులైన జర్నలిస్టులకు రా వలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చే వర కు పోరాటం చేస్తామని పేర్కొన్నారు.అలాగే నా ఎన్నికకు సహకరించిన టియుడ బ్ల్యూజె రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రి కొండ శ్రీనివాస్ నియామకం తో పలువురు నాయకులు సు ల్తానాబాద్ ప్రెస్ క్లబ్ హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

### -అవిశ్వాసానికి అనుకూలంగా 12 మంది కౌన్సిలర్

### -మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ పై కౌన్సిలర్లు పెట్టిన అవి శ్వాసం నెగ్గింది.ఈ మేరకు మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తర పున డివిజన్ రెవెన్యూ అధికారి మధు మోహన్ అధ్యక్షతన ప్రత్యేక అవిశ్వాస సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసానికి మద్దతు తెలుపు తున్నారని అడగగా 12 మంది కౌన్సిలర్లు ము న్సిపల్ చైర్ పర్సన్ పై వ్యతిరేకంగా చేతులెత్తి ని ర్ణయాన్ని తెలిపారు. దీంతో మున్సిపల్ చైర్పర్స న్ పదవిని కోల్పోయారు.మున్సిపల్ కౌన్సిలర్లు 15 మంది ఉండగా ఒకరు మరణించగా 14 మం ది కౌన్సిలర్లు కౌన్సిలర్లు ఉండగా 12 మంది కౌన్సి లర్లు హాజరై అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జిల్లా కలె క్టర్ ఆదేశాల మేరకు అవిశ్వాస మున్సిపల్ స మావేశం నిర్వహించానని తదుపరి కార్యక్రమా న్ని కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషన్, మున్సిపల్ అధికారులకు తెలుపుతారని,ఎన్నికల కమిషన్ ఆదేశాలు రాగానే కలెక్టర్ చైర్ పర్సన్ ఎన్నిక షె డ్యూలు తేదీని ప్రకటిస్తారని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాటి మల్లి కార్జున గౌడ్, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, గాజుల లక్ష్మి రాజమల్లు, పసిడ్ల మమత సంపత్,అనమాల బాబు అరుణ, గొట్టం లక్ష్మి మల్లయ్య, చింతల సునీత రాజు, నిషాత్ రఫిక్, కూకట్ల గోపి, దున్న పోతుల రాజయ్య, ఊట్ల వర ప్రదీప్,రేవెల్లె తిరుపతి, గుర్రాల శ్రీనివాస్ తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలని వినతి

### -పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తనకు అవకా శం ఇవ్వాలనిఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షు లు న్యాతరి శ్యాంసుందర్ హైదరాబాదులోని గాంధీభవన్లో దరఖాస్తు సమర్పించారు.ఈ మేర కు వారు న్యాతరి శ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఎన్ ఎస్ యు ఐ లో విద్యా ర్థుల సమస్యలపై పోరాటం చేస్తూ 40 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ బలోపేతానికి కృషి చేశానని శ్యాంసుందర్ పే ర్కొన్నారు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో దా దాపు రెండు లక్షల 85 వేల ఓట్లు మాదిగ సా మాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకు ఉందని స్థానికుడైన తనకు పార్లమెంట్ టికెట్ ఇస్తే విజ యం సాధిస్తానని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశా రు. మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభా కర్ ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రా వు రాజ్ ఠాగూర్ మక్కా సింగ్ అడ్లురి లక్ష్మణ్ కు మార్ ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో పని చే స్తున్న తనకు పార్లమెంటు టికెట్ కేటాయించాల ని విజ్ఞప్తి చేశారు, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ ఇచ్చిన అ నేక ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాను అన్నారు. సీ ఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రా ష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి వెళ్తోం దని 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేసి తీరుతుందని శ్యాంసుందర్ తె లిపారు. ఆయన వెంట సంతోష్ తో పాటు కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నా యకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్ ) :**
పెద్దపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల రగ్బీ పోటీల్లో మండల కేంద్రంలోని ఇం డియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జనవరి 28 తేదీన సుల్తానాబాద్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించిన జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో ఏ అ క్షిత్ రెడ్డి, ఎం వశీకర్, ఎస్ హర్షవర్ధన్,సిహెచ్ వ ర్షిత్ లు చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పో టీలకు ఎంపికైనట్లు ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్య తోపాటు క్రీడల్లో కూడా రాణించాలని,ఫిబ్రవ రి 3 నుండి 4 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సా ధించి పెద్దపల్లి జిల్లాకు,ఐపీఎస్ పాఠశాలకు మం చి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలోవ్యాయామ ఉపాధ్యాయులు స త్యం ,ఇక్బాల్, శివ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు రియింబర్స్మెంట్

# బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**ఎఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్**

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):**
పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎ ఐ ఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ కోరారు.ఈ సందర్భంగా బెల్లంపల్లిలో ఆయన మాట్లాడుతు బకాయిలు రాక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మౌలిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని,కనీస భవనాలు,ఫర్నిచర్, ఉపాధ్యాయులు,మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు విద్య అందని ద్రాక్ష లా తయారయిందని అన్నారు.జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు లేక అద్దెభవనాల్లో ఉంటున్నాయని,వాటిల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.యూనివర్సిటీలలో పరిస్థితి కూడా అధ్వానంగా ఉందని,అధ్యాపక కొరత సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని,మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలని ఆ పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టాలని అన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని అన్నారు.ఉద్యోగ నోటిఫికేషన్ లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డివిజన్ నాయకులు వంశీ,బిందు,గీత,సాగరిక,శ్రీకాంత్,సాగర్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ టికెట్ కి దరఖాస్తు చేసిన ఊట్ల వరప్రసాద్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 03: (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ టికెట్ తనకు కేటాయించాలంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత టీపీసీసీ శిక్షణ కమిటీ సభ్యుడు ఊట్ల వరప్రసాద్ శు క్రవారం గాంధీభవన్ లో దరఖాస్తు చేశారు. వరప్రసాద్ ఎన్ఎస్ యుఐ విభాగం నుండి తన ప్రస్థానం మొదలు పెట్టి కార్మిక విభాగంలో యూత్ అధ్యక్షునిగా జిల్లా ఉపాధ్యక్షుడిగా తరువాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీలో యువ నాయకులు ఎలక్షన్ ద్వారానే పదవులు పొందాలని తీసుకువచ్చిన పార్టీ ఇన్నర్ ఎలక్షన్ సిస్టంలో పెద్దపల్లి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిచి పార్టీకి విదేయుడిగా పనిచేశారు. అదే సిస్టంలో యువజన కాంగ్రెస్ పార్లమెంట్ ఎలక్షన్ జరగగా గెలుపొంది పార్లమెంట్ అధ్యక్షుడిగా ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నాలుగు రాష్ట్రాలు ఇన్చార్జిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గా ఉండగానే తన భార్య ఊట్ల రమని సుల్తానాబాద్ జడ్పిటిసిగా టిఆర్ఎస్ హవాలో సైతం గెలిపించుకున్నారు. పార్టీలో విధేయుడు గా పని చేయడంతో పాటు ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ పెద్ద దిక్కు అయినా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రియ శిష్యుడుగా ఉండడం పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జిగా శ్రీధర్ బాబు ఉండడంతో టికెట్ తనకే వస్తుందని ఆశాభావం లో వరప్రసాద్ ఉన్నారు. యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్లమెంట్ అంతా కలియ తిరగడంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాల్లో తనకంటూ క్యాడర్ ఏర్పాటు చేసుకోవడంలో వర ప్రసాద్ సఫలం అయ్యారు. పార్ల మెంట్ స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన నేతగా సమస్యలపై పూర్తి అవగాహన ఉండటం యువకుల్లో మంచి గుర్తింపు ఉండడం వరప్రసాద్ కి అదనపు బలంగా ఉంది. అన్ని అర్హతలు ఉన్న వరప్రసాద్ కి పెద్దపల్లి టికెట్ వరిస్తుందో లేదో వేచి చూడాలి.

## ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**రామగిరి, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):**
శనివారం లైన్స్ క్లబ్ సెంటినరీ కాలని అధ్వర్యంలో డైరెక్టర్ డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్య ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా విచ్చేసిన మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది జీవన విధానం అని, ప్రాచీన కాలంలో మనిషి జీవితం ప్రకృతి తో మమేకమై ఉండేది కానీ ప్రస్తుతం కాలంలో ప్రకృతి విధ్వంసం అవడం వల్ల మానవ జీవితం ప్రశ్నార్థకంగా మారుతుంది.ప్రకృతి వైద్యం (నేచురోపతి) అనేది శరీరంలో అంతర్లీనంగా ఉండే, స్వస్థతను కలిగించే ఒక శక్తి యొక్క ఉనికిని గుర్తించి చేసే చికిత్సా విధానం. ప్రకృతి వైద్యం మరియు అక్యుపంచర్ చికిత్స ద్వారా అతి తక్కువ ఖర్చుతో మందులు, ఆపరేషన్ అవసరం లేకుండా నడుము,వెన్నుముక, మెడ మరియు సయాటికా వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మరియు ఇలాంటి గొప్ప వైద్యాన్ని సింగరేణి ప్రాంతంలో అందిస్తున్నందుకు డాక్టర్ శరణ్య ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో ప్రకృతి వైద్యాన్ని మరింత విస్తరించి సామాన్యులకు అందుబాటులో ఉండేలా తీసుకురావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురీ శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ గంట పద్మ, సింగరేణి లైజర్ ఆఫీసర్ గడ్డం శ్రావణ్ కుమార్,లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్, మేకల మారుతి, కళాధర్ రెడ్డి,తీగల శ్రీధర్, దోంతుల సురేష్, కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలిపాక సారయ్య పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):**
తెలంగాణ ఐకేపీ,వీవోఏ,గ్రామ పంచాయతీ,మధ్యాహ్న భోజన కార్మిక సంఘాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులకు శు క్రవారం తమ సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి10సంవత్సరాలు పూర్తయిందని,అయినా రైతంగ,కార్మిక వర్గ,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.భారత్ వెలిగిపోతుంది,అచ్చాదిన్ అయోగ,విశ్వగురు,ఆత్మనిర్భర్ భారత్,మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఓరగలేదని,బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సర 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని,కాని నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందని,నిరుద్యోగం గత 50సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని ఆరోపించారు.శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయని,ప్రభుత్వ రంగ సంస్థల సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తుందని ఆయన అన్నారు.పిఎఫ్,ఈఎస్ఐ,వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తోందని,12గంటల పని విధానం తెస్తుందని,నీస వేతనం 26వేలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎస్ ఎం పి చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు.ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారని, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజల కోసం 40సంవత్సరాల నుండి కొనసాగుతున్న స్కీములను బలోపేతం చేయడం లేదన్నారు.ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ లో జిల్లాలో ఉన్న అసంఘటితరంగా కార్మికులు,స్కీంలో పనిచేస్తున్న కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు దాగం రాజారం,లింగంపల్లి వెంకటేష్,కుంటాల కుమార్,దుర్గం రాము,పొట్ట పోచం,రజిత,శ్రీనివాస్,సమ్మయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిపి నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్):**
ఇటీవలే కరీంనగర్ టౌన్ ఎసిపి గా బాధ్యతలు స్వీకరించిన గోపతి నరేందర్ ను జిల్లా తెలంగాణ మాల మహానాడు సంఘం నాయకులు శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలో ఆయన ఎసిపి గా విధులు నిర్వహించిన సమయంలో బాధితులకు న్యాయం జరిగేంతవరకు నిష్పక్షపాతంగా నిలబడే వారని,అదేవిధంగా నేరస్థుల గుండెల్లో సింహ స్వప్నంలా నిలిచాడని అన్నారు.నేరాల అదుపునకు ఆయన నిర్వహించిన వ్యూహ రచనలు అభినందనీయం అని అన్నారు.ముఖ్యంగా న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాదితులకు న్యాయం చేయాలనే తపన ఆయనలో ఎంతో నిజాయితీగా ఉండేదని అన్నారు.ఎసిపి ని కలిసిన వారిలో తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు పైడిమల్ల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## గౌతమేశ్వరాలయ కమిటీ ఏర్పాటు కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మంథని ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :**
మంథని శ్రీగౌతమేశ్వరస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంథని ఈవో రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌతమేశ్వరాలయానికి 5 గురు సభ్యులతో కూడిన ట్రస్ట్ బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సూచించిన ఫార్మేట్ లో తమ దరఖాస్తులను ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ కు పంపించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

### -మున్సిఫ్ కోర్టు జడ్జి ప్రియాంక

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిఫ్ కో ర్టు జడ్జి జీఎస్ఎల్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగు ల వివరాలు, వైద్యుల డ్యూటీ పట్టికను తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,సౌకర్యాలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రి రో గులకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లా డుతూ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రు పై నమ్మకం ఏర్పడేలా వైద్యులు రోగులకు వైద్యం అందించా లని,ప్రజలు ప్రభుత్వం హాస్పిటల్ పై అపనమ్మ కం విడనాడి ప్రభుత్వం ఆసుపత్రులను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

## విద్యుత్ మీటర్ల పనితీరును పరిశీలించిన అధికారులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):**
రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సు ల్తానాబాద్ పట్టణంలో ఎస్ ఈ సుదర్శన్ ఆధ్వ ర్యంలోని విద్యుత్ అధికారులు ఇంటింటికి తిరిగి మీటర్లను లోడింగ్ పెండింగ్ బిల్లులను తనిఖీ చేశారు. దాదాపు 6,500 సర్వీస్ మీటర్లను ప రిశీలించి మీటర్ ఏ పద్ధతుల తీసుకున్న విధానా న్ని లోడింగ్ విధానం పై పూర్తిస్థాయిలో పరిశీలన చేసి రానున్న వేసవి కాలంలో నూతనంగా ట్రా న్స్ఫార్మర్లను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు రానున్న రోజులలో ఎక్కువ సామర్థ్యంగల ట్రాన్స్ఫార్మర్లను ఏర్పా టు చేయుటకు చర్యలు చేపట్టుతున్నామన్నారు ఓవర్ లోడ్ తో ఉన్నటువంటి మీటర్లకు జరినా మ విధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ద్యుత్ అధికారులతో పాటు ఏఈ శంకర్ తదిత రులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి, ఫిబ్రవరి 03: (నినాదం న్యూస్):**
సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండి తమ తల్లిదండ్రులకు కూడా సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పించాలని పెద్దపల్లి సిఐ ఆర్ కృష్ణ తెలిపారు. శనివారం పట్టణం లోని ట్రినిటీ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, షీ టీం లపై అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం బయోమెట్రిక్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించి విద్యార్థులకు తెలియజేశారు. మహిళ విద్యార్థినిలు గృహిణిలు పోకిరిలు వేధింపులకు ఇబ్బందులకు గురి చేస్తే పెద్దపల్లి షీ టీం ను సంప్రదించవచ్చని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ వెంట పెద్దపల్లి ఎస్సై, బి.మల్లేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు, పాఠశాల కమిటీ సభ్యులకు ఘన సన్మానం

**రామగిరి, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్):**
రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు వేగోళపు సదానందం అధ్యక్షతన ఆత్మీయ సన్మానం కార్యక్ర మం జరిగింది. పదవి కాలం ముగిసిన ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ శిరం చెట్టి కోమలతను ఘనంగా సన్మానించడం జరిగింది.

# అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు

**చదువుతోనే సమాజంలో విలువలు**

**బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి**

**పదవ తరగతి విద్యార్థులకు ఆర్థిక చేయూత**

**స్వచ్ఛంద సంస్థ చేయూత అభినందనీయం**

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్ )
అమ్మాయిల చదువుతూనే ఇంటికి వెలుగు వస్తుందని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు అండగా ఉన్నత చదువులకు ఆర్థికచేయూత (స్కాలర్షిప్స్) అందించే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య అన్నది అత్యంత ప్రధానమైన దన్నారు. అందులో అమ్మాయిలు తప్పని సరిగా చదువుకోవాలన్నారు. తమకంటూ ఓ ఆశయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తమ ఆశయాన్ని సాధించేలాచదువు కోవాలని ఉద్భోదించారు. ఈ సందర్భంగా ప్రిన్స్ పైప్స్ యజమాన్యాన్ని, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. సదాశివపేట మండలంలోని వెంకటాపూర్, కోనాపూర్, వెల్టూర్, నిజాంపూర్, నంది కంది, పెద్దాపూర్, కోల్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నవిద్యార్థులలో చదువులో చురుకైన 50 మంది బాలికలను గుర్తించి, వారు పదవ తరగతి తదుపరి చదువు కొనసాగించడానికిప్రిన్స్ పైప్స్ వారు ఆర్థిక చేయూతగా ఒక్కొక్కరికి పదివేల రూపాయల స్కాలర్షిప్ ను అందిస్తున్న ట్లు జిల్లా విద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సంబంధిత స్కాలర్షిప్ ను ఆయా విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. అదేవిధంగా సంబంధిత 7 పాఠశాలల్లోని 8, 9వ తరగతి చదువుతున్న 412 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, తదితర కిట్స్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏడు పాఠశాలల్లో గుర్తించిన 50 మంది పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన ఐదు లక్షల రూపాయల చెక్కును, 8 ,9వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, కిట్స్ ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ, ప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ ప్రతినిధులు, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పాలకులు పాలన వదిలి

## లంకే బిందెల కోసం దొంగల్లా తిరుగుతున్నారు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు ప్రజా పాలన వదిలి లంకె బిందెల కోసం దొంగల తిరుగుతున్నారని బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మల్కాజిగిరి పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి కేటీఆర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగ కేటీఆర్ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నెరవేర్చకుంటే 101 వ రోజు నుంచి బొంద తవ్వడం మొదలు పెడదామన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి కేసీఆర్ ను బదనాం చేయడం తప్ప రేవంత్ రెడ్డి చేసే పని ఏమీ లేదన్నారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధితో కుత్బుల్లాపూర్ ముఖచిత్రాన్ని మార్చామని, చేసిన అభివృద్ధితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నుంచి అత్యధిక ఓటింగ్ చేసుకుంటూ మల్కాజ్గిరి అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన యాభై రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగి పోయి మాకొద్దు ఈ ప్రభుత్వము అనే స్థాయికి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కి చెందిన కార్పొరేటర్లు, నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్, దుండిగల్ - కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిపర్వంలో మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం 1974 నుంచి 1992 మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ సినిమాలో నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని అతను చెప్పారు. ఆమెతో పాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత ఘోష్, ఇంకా చాలా మంచి నటీనటులు తమ తమ పాత్రల్లో విజృంభించారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న గ్రాఫిక్స్ వర్క్ చివరిదశకు చేరుకుందని అతను చెప్పారు. నాగమ్మగా చేస్తున్న మంచులక్ష్మి ఎంతో రిస్క్ చేసి రెండు అద్భుతమైన పోరాట సన్నివేశాలు చేశారని, ఆ రెండు ్గ÷ట్స్ చిత్రానికి హైలెట్ అని, క్షేత్ర పాలకుడిగా ప్రత్యేక పాత్ర చేస్తున్న శివకంఠంనేని కూడా అద్భుతంగా చేశారు అని శ్రీనివాస రావు తెలిపారు.

### డీప్ ఫేక్ టెక్నాలజీ

## ఆందోళన కలిగించే విషయం

### నటి కృతి సనన్ వెల్లడి

ఏఐ టెక్నాలజీ, డీప్ ఫేక్ వీడియోల గురించి హీరోయిన్ కృతీసనన్ స్పందించారు. తాజాగా ఆమె నటించిన 'తేరీ బాతో మై ఐసా ఉల్జా జియా' చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డీప్ఫేక్ గురించి మాట్లాడారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. కొన్ని నెలల నుంచి సినీ సెలబ్రిటీలకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలాగే ఏఐ టెక్నాలజీ సాయంతో క్రియేట్ చేసిన యాంకర్‌ను కూడా చూశాం. డీప్ఫేక్‌ల విషయంలో టెక్నాలజీని నిందించడం తప్పు. దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఏఐని సృష్టించింది కూడా మనుషులే అనే విషయం గుర్తుంచుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి చూస్తుంటే.. భవిష్యత్తులో ఏఐ మన భాగస్వామి అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు' అని కృతి సనన్ అన్నారు. అమిత్ జోషి, ఆరాధన సాహూ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి కృతిసనన చెబుతూ 'తొలిసారి ఈ కథ విన్నప్పుడు ఇది కూడా ఒక అందమైన ప్రేమకథా చిత్రం. ఎలా ఉంటుందో. ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా లేదా? అనే ఆలోచనే ఉండేది. హీరో హీరోయిన్ల మధ్య కెమిసీ?ట్ర కూడా బాగుందనే అనుకున్నా. కానీ ఎప్పుడైతే నా పాత్ర ఒక రోబో అని తెలిసిందో అప్పుడు ఆశ్చర్యపోయాను. సిఫ్రా అనే రోబో పాత్రలో నేను చేసిన అల్లరి ఒక రేంజ్‌లో ఉంటుంది' అని అన్నారు. ఇదే విషయంపై మరోనటి భూమి ఫెడ్నేకర్ కూడా మాట్లాడుతూ 'ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. మన ఫొటోలు అలా చూసుకున్నప్పుడు ఎంత బాధగా ఉంటుందో నేను ఊహించుకోలేను. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టాలు అమలు కావాలి' అని అన్నారు.

## హాలీవుడ్ నటుడు డాన్ ముర్రే మృతి

సినీ పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ హాలీవుడ్ నటుడు 'బస్ స్టాప్', 'నాట్స్ ల్యాండింగ్' చిత్రాల ఫేమ్ డాన్ ముర్రే కన్నుమూశారు. 94 ఏళ్ల డాన్ ముర్రే అనారోగ్యంతో మృతి చెందినట్లు అతని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇక డాన్ ముర్రే మరణ వార్తతో హాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో విషాదం అలుముకుంది. ఆయన మృతి పట్ల పలువురు హాలీవుడ్ ప్రముఖులు, ఆయన అభిమానులు సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1929 జూలై 31న లాస్ ఏంజెల్స్‌లో జన్మించిన డొనాల్డ్ పాట్రిక్ ముర్రే 1951లో తెరకెక్కిన 'ది రోజ్ టాటూ' అనే సినిమాతో చిన్న వయసులోనే హాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక తాను నటించిన 'బస్ స్టాప్' సినిమా అయితే డాన్ ముర్రే సినీ జీవితంలో ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాలో నటనకు గాను ముర్రే ఆస్కార్‌కు కూడా నామినేట్ అయ్యాడు.

## వివాదాలకు కేరాఫ్ పూనమ్ పాండే

చనిపోయానంటూ చెప్పి వార్తల్లో ఉండడం ఒక్క పూనమ్ పాండేకు మాత్రమే చెల్లింది. వివాదాస్పద నటి పూనమ్ పాండే చనిపోలేదని, బతికే వున్నానని ఒక ప్రకటనలో చెప్పింది. సర్వైకల్ క్యాన్సర్ తో పూనమ్ పాండే చనిపోయిందని ఒక పోస్ట్ పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, వివాదాలతో ఎక్కువగా వార్తలో వున్న నటి. ఆమె క్యాన్సర్ తో చనిపోయింది అనే వార్త విని కొంతమంది సెలెబ్రిటీలు సంతాపం తెలియచేసారు. ఈరోజు ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పింది.

ఆమె చేసిన పనికి నెటిజన్స్ నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్స్ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలి పోనుంది. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు. 2011లో భారతదేశం ప్రపంచ క్రికెట్ కప్ ని గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలో తిరుగుతానని ప్రకటించింది. అప్పుడు ఆమె వార్తల్లో వుంది వివాదంగా మారింది. ఆ మరుసటి సంవత్సరం ఐపీల్ జట్టు కొలకత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీల్ ట్రోఫీని గెలుచుకుంటే, అప్పుడు పూనమ్ పాండే సామజిక మాధ్యమంలో నగ్నంగా వున్న ఫోటో పెట్టి మళ్ళీ వివాదంలోకి ఎక్కింది. తన వైవాహిక జీవితం గురించి కూడా వివాదం రేపింది. తాను డేటింగ్ చేసిన అబ్బాయినే పెళ్లిచేసుకుంది, పెళ్ళైన కొన్నిరోజులకే అతనిమీద గృహ హింస నేరం పెట్టింది, మళ్ళీ అతనితో కలిసిపోయింది. తన పేరు మీద ఒక యాప్ ని విడుదల చేసింది, మళ్ళీ ఆ యాప్ ని డిలీట్ చేసింది. ఇలా ఎప్పుడూ వివాదంలో వుండే పూనమ్ పాండే ఈసారి ఈ సర్వైకల్ క్యాన్సర్ పేరుమీద చనిపోయినట్టుగా నిన్న లేదు బతికే వున్నాను అని ఈరోజు అంటూ ఇంకో వివాదం సృష్టించింది. ఇప్పటివరకు ఈమె జీవితం అంతా ఇలా వివాదాలతో సాగుతూ ఉండటం ఆశ్చర్యకరమైన అంశం.

## శింబు,వరలక్ష్మి పెళ్లిపై ర్యూమర్స్

కోలీవుడ్‌లో మోస్ట్ బ్యాచిలర్ హీరో, హీరోయిన్ల జాబితాలో శింబు, వరలక్ష్మి శరత్‌కుమార్ ఉన్నారు. అయితే, వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ మూడు నాలుగు రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. గతంలోనూ వీరిద్దరిపై ఇలాంటి వార్తలే వచ్చాయి. దీనికి బలమైన కారణం లేకపోలేదు. వీరిద్దరూ హీరోహీరోయిన్లుగా కలిసి నటించడం, సినీ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారు కావడం, పైగా వీరి తల్లిదండ్రులు మంచి స్నేహితులవడంతో ఈ వార్తలు నిజమై ఉంటాయని భావించారు. పైగా, శింబు పుట్టిన రోజైన ఫిబ్రవరి 3న శుభవార్తను వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో వరలక్ష్మితో పెళ్లి గురించిన ప్రకటనే అయ్యింటుందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో శింబు, వరలక్ష్మి ఈ వదంతులపై వేర్వేరుగా స్పందించారు. 'నేను, వరలక్ష్మి మంచి స్నేహితులం. నేను ఆమెను వివాహం చేసుకోవడం లేదు' అంటూ శింబు స్పష్టం చేస్తే.. 'శింబుకు నాకు పెళ్లి జరగడం లేదు. అతను నా స్నేహితుడు' అని వరలక్ష్మి శరత్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. దీంతో శింబు, వరలక్ష్మి శరత్ కుమార్‌ల పెళ్లి అనే వదంతులకు ఫుల్‌స్టాప్ వారిద్దరే పెట్టేశారు. ఇక వీరిద్దరూ నటులుగా బిజీబిజీగా ఉన్నారు. రీసెంట్‌గా వచ్చిన 'హను-మాన్' (ఊజీనిబీ-ఓజీని) సినిమాతో వరలక్ష్మి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంటే.. కాస్త గ్యాప్ తర్వాత శింబు హీరోగా వరస సినిమాలు చేస్తున్నారు. శింబు హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మించనున్న చిత్ర ఫస్ట్ లుక్‌ని తాజాగా విడుదల చేశారు. ఇక పెళ్లి అనే విషయంలోకి వస్తే.. వీరిద్దరి విషయంలోనూ పెళ్లి వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా శింబు విషయంలో నిశ్చితార్థం వరకు వెళ్లి.. పెళ్లి ఆగిపోయిన రోజులున్నాయి.

## నా సినిమా చూండండి..ఏడుస్తూ వేడుకున్న సోహెల్

బిగ్ బాస్ ఇంట్లోకి వచ్చి బాగా పాపులర్ అయిన సోహెల్ సినిమా 'బూట్ కట్ బాలరాజు' విడుదలైంది, ఈ సినిమాతో అతను నిర్మాతగా కూడా మారాడు. శ్రీనివాస్ కోనేటి ఈ సినిమాకి దర్శకుడు, ఇందులో మేఘలేఖ కథానాయకురాలు, ఇంకో బిగ్ బాస్ ఫేమ్ సిరి హనుమంత్ కూడా ఇంకో కథానాయికగా కనపడుతుంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనపడగా, ఇంద్రజ ఇంకో ముఖ్యపాత్రలో కనపడింది. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. అయితే ఈ సినిమాకి అటు విమర్శకుల నుండి గానీ, ఇటు ప్రేక్షకుల నుండి గానీ అంత స్పందన లభించలేదు. ఒక మల్టిప్లెక్స్ లో ఈ సినిమా చూడటానికి సోహెల్ వచ్చాడు. సినిమా అయ్యాక బయటకి వచ్చి కళ్ళనీరు పెట్టుకొని తన సినిమా చూడమని అందరికీ విజ్ఞప్తి చేసాడు. 'బిగ్ బాస్ లో వున్నప్పుడు వేలకొద్దీ కామెంట్స్ సోహెల్, సోహెల్ అంటూ పెట్టారు కదన్నా. ఇప్పుడేమైంది అన్నా, అందరూ వెళ్లండన్నా నా సినిమాకి, చూడండి అన్నా నా సినిమాని,' అని వేడుకుంటూ కళ్లనీళ్లు పర్యంతం అయ్యాడు. పక్కనే వున్న అవినాష్ సోహెల్ ని ఊరడిస్తూ కనిపించాడు. ఒక మంచి సినిమా తాను తీసాను అని, కుటుంబ సభ్యులు అందరితో చూసే విధంగా తన 'బూట్ కట్ బాలరాజు' సినిమా ఉంటుందని, అందుకే అందరూ వెళ్లి చూడాలి అని వేడుకున్నాడు. 'ముద్దు పె÷-టటె సీన్స్ చేసి చూపించాలా,' అని వాపోయాడు. తాను అలంటి సినిమా చెయ్యలేదని, చెల్లితోటి, అక్కతోటి, తమ్ముడు, చిన్నపిల్లలతో చూసే సినిమా చేశాను అని, అలాగే ఈ సినిమాకి ఉన్నదాంట్లో ఎంత చెయ్యాలో అంత చేసాను అని చెప్పుకొచ్చాడు. కంటెంట్ వున్న సినిమాని ఎలాగు ఎంకరేజ్ చేస్తారు, అలాగే తన సినిమాని కూడా చూడాలని చెప్పుకొచ్చాడు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అందరూ థియేటర్ కి వెళ్లి తన సినిమా చూడాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసాడు. పక్కన వున్న అవినాష్ శనివారం, ఆదివారం వీకెండ్ వస్తోంది, అందరూ చూస్తారు నీ సినిమాని అని సోహెల్ ని సముదాయించాడు.